ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం — కొత్త సీరియల్సుతో వ్యంగ్య చిత్రాలతో తాజాసినివార్తలతో వెలువడుచున్నది. — తప్పక చదవండి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA- Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment - హైదరాబాదు - శనివారం - 20-10-1984 - సంపుటం 71 - సంచిక 197 - పుటలు 8 - వెల 70 పైసలు ★ ★ HYDERABAD EDITION



పేదలకు ఉన్నత విద్యావకాశాలకై గ్రామీణప్రాంతాల్లో కాలేజీలు: ఎన్టీఆర్

హైదరాబాద్, అక్టోబరు 19: సామాన్యులకు ముఖ్యంగా గ్రామీణ పేద ఈ ఉన్నత విద్యావకాశాలు అందుబాటులో వుండేట్లు చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

విద్యాశాఖ సీనియర్ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ లక్ష్యసాధనకు విద్యా విధానమును గట్టిగా అమలుజరుపాలని. దీనికు మనస్తత్వానికి వంతు అవసరమని ఆయన అన్నారు.

ప్రతి మండల్‌లో కనీసం ఒక జూనియర్ కాలేజి, ప్రతి మూడు మండలాలకు కనీసం ఒక డిగ్రీ కాలేజి వుండేట్లు చూడాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని. విశాల వసూలుపంటి అక్రమ పద్ధతులను అణచి వేసేందుకు. విద్యాప్రమాణాలను మెరుగు పరచేందుకు శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. ఎక్కువ కాలేజీలను పెట్టాలన్న మన అత్రలో విద్యాప్రమాణాలు పడులుకోరాదని శ్రీ రామారావు అన్నారు.

కొత్త కాలేజీలను పెట్టవలసిన వాడు ప్రభుత్వం పరుతులను పాటించి కాలేజీలకు స్థలము, భవనాలను సమకూర్చాలని కాలేజీలను ప్రారంభించడానికి ముందు కోసిన నిధులను డిపాజిట్ చేయాలని ఆయన అన్నారు.

గిరిజన ప్రాంతాలలో, తీవ్ర కరవుకు లోనయ్యే ప్రాంతాలలో పెట్టడంపై కాలేజీలను ఎగు ప్రోత్సాహాలను తప్పించేందుకు ప్రభుత్వము సుముఖంగా ఉంటుందని పరిపరచయిందని మేరకు పరతులను సరళం చేస్తుందన్నారు.

కొత్త కాలేజీలకు అనుమతి యివ్వడంలో కాలేజీలు లేని ప్రాంతాలను ప్రాధమ్యత నివ్వాలని ఆ ప్రాంతం వెనుకబడిన తనాన్ని దృష్టిలో వుంచుకోవాలని మహిళలకు విద్యావసతులను మెరుగుపరచ వలసిన అవసరం ఎంతైనా వుందని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు

విద్యాశాఖ మంత్రి శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు తొలుత విద్యకు సంబంధించిన వివిధ సమస్యలను వివరించారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ వి. వి. రామారావు ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కోసలరామ్ ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ యు. వి. రామచంద్రరావు జాయింట్ సెక్రటరీ శ్రీ ఎస్. బెనర్జీ విద్యాశాఖ స్పెషల్ డ్యూటీ అధికారి శ్రీ పి. అదినారాయణ ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కుమారి అహ్మద్ బీబీ సహా సీనియరు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆర్డినెన్సుపై రిట్ల కొట్టివేత

1983 విద్యాసంస్థల నవీకరణ క్రమబద్ధీకరణ నిషేధనపిలుల (సవరణ) చట్టాన్ని సవరిస్తూ ఈ బాధాకరంగా జారీ చేయబడిన ఆర్డినెన్సును సవాల్ చేస్తూ వచ్చిన రిట్ పిటిషన్లను అడ్మిషన్ దశలోనే హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. రామారావు కొట్టివేశారు.

చట్టసవరణవల్ల ఇంజనీరింగు కాలేజీలలో యాజమాన్యం కోటాక్రింద అడ్మిషన్లు రద్దుచేసిన విషయం తెలిసిందే.

మురుగుపారుదల పథకాలకు ప్రాధాన్యత

హైదరాబాదు, అక్టోబర్ 19: ముదుగు పారుదల పనుల పథకాలన్నీ ముందుగా రూపొందించి, వాటిని ప్రాధమ్యత ప్రాతిపదికన అమలు జరిపాలని సాధ్యమైనంత వరకు జాప్యాలు లేకుండా పనులు విటి అమలులో పాల్గొనేట్లు చూడాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

రాష్ట్రస్థాయి డ్రెయినేజ్ బోర్డు సమావేశంలో మాట్లాడుతూ అధికారులు, అనధికారులు కలిసి పనిని పంచిపనులతో పని చేయాలని, సకాలంలో డ్రెయినేజి పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని, ప్రతి పైసా అత్యంత ప్రయోజనకరం ఉపయోగించాలని అయన కోరారు.

మంత్రి శ్రీ కె. నారాయణ స్వామి సమావేశానికి అధ్యక్షత వహించారు. బోర్డు చైర్మన్ శ్రీ టి. సుబ్బారావు తొలుత ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

ప్రకాశం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. హనుమంత రావు సాగర్ జిడి ఎడమ కాల్వలకు పడిన గండ్ల పూడ్చు పనులను త్వరలో పూర్తి చేయాలని కోరారు.

కలైడోస్కోప్

ఈసారి ఎవరితోనూ కలవకుండా స్వతంత్రంగా పోటీ చేస్తాడట! అందుకే ఎవరితోనూ మాట్లాడకుండా బిగుసుకు పోయాడు!

సహకారసంఘాలకు ఇన్‌చార్జిల నియామకం జి.ఓ.లు సస్పెన్షన్

(స్టాఫ్ కరెస్పాండెంట్)

హైదరాబాదు అక్టోబరు 19: బాలాసహకార సంఘాలకు అధికారులను ఇన్‌చార్జిలుగా నియమిస్తూ రాష్ట్రంలో (సహకార సంఘాల) నలుగురు డిప్యూటీ రిజిస్ట్రార్లు చేసిన ఉత్తర్వులను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. కోదండరామయ్య సస్పెండు చేశారు.

రాష్ట్రంలోని బాలా సహకార సంఘాలకు ఎన్నికలను వాయిదా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వ దర్యాన సవాలుచేస్తూ తూర్పుగోదావరిజిల్లా దర్శి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, రాష్ట్రంలోని బాలా యితర సంఘాలు వేసిన రిట్లను న్యాయమూర్తి అడ్మిట్ చేసుకున్నారు.

సహకార సంఘాలకు ఎన్నికలు జరుపరం లేదా వాటి పాలకమండళ్ళ కమిటీలను రద్దు చేసి వాటి స్థానంలో అధికారులను డిప్యూటీ రిజిస్ట్రార్లు జారీ చేసిన ఉత్తర్వులను దరఖాస్తుదారులు తమ రిట్‌లో సవాల్ చేశారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ (హైకోర్టువారు) సూచనపై ఈ ఉత్తర్వులు జారీ చేశ బడ్డాయని, గడువు ఈ ఉత్తర్వులు అక్రమమని చెల్లవని దరఖాస్తుదారులు తమ రిట్‌లో వాదించారు

బలహీన వర్గాల సంఘాలతో సహా అమలు జరుగుతున్నవని రిట్‌లో పేర్కొనగా సొసైటీ అన్ని సహకార సంఘాలకు అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించడంవల్ల కలిగే నష్టాలను ఎత్తిచూపారు. సొసైటీల పేనేజింగ్ కమిటీల పదవీ కాలాలను పొడిగించే సవరణకాన్ని పరిశీలించ వలసిందిగా కూడా ఆయన ఆదేశించారు. అధికారులను సొసైటీలకు ఇన్‌చార్జిలుగా నియమిస్తూ చేసిన ఉత్తర్వులు స్వతంత్రంగా ఆలోచించి చేసినట్టివి కావని పై అధికారుల సూచనపై చేసినట్టివని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ప్రధాన రిట్‌ల పరిష్కారాన్ని పెండింగులో వుంచుతూ, రిట్లను వేసిన సొసైటీలకు తాత్కాలిక సహాయంగా న్యాయమూర్తిపై పరంగా ఆదేశాలు జారీచేశారు.

మంచినీటికి రు. 500 లక్షలు

హైదరాబాదు, అక్టోబర్ 19: కరువుకు గురయిన 19 జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల మంచి నీటి సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 500 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తములో రు 268.23 లక్షలు కొత్తగా గొట్టపు బావుల తవ్వడానికి రు. 131.677 లక్షలు చేతి పంపుసెట్లను బాగు చేయడానికి వినియోగించబడింది.

అమెదీనుంచే మేనకాగాంధి పోటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 19: తమపార్టీ వచ్చే సాధారణ ఎన్నికలలో ఏ ప్రతిపక్ష పార్టీతోనూ కలిసి పోటీ చేయదు రాష్ట్రీయ స్వయంప్రతిపత్తి అధ్యక్షురాలు శ్రీమతి మేనకా గాంధి స్పష్టం చేశారు.

అయితే కొన్నిపార్టీలతో సద్భావాలు మాత్రం తమ పార్టీ చేసుకుంటుందని అమె అమృతసరిలో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు.

తమ పార్టీ పంజాబులోని 13 సీట్లలో ఒకటి, రెండుచోట్ల పోటీచేస్తుందని, తాము మాత్ర అమేఠినుంచి పోటీ చేస్తామని శ్రీమతి మేనక అన్నారు.

రాబోయే ఎన్నికల పరిణామాలు కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగా ఉండగలవని తాము విశ్వసిస్తున్నామన్నారు. హిందువులు కాంగ్రెస్ (ఐ)కి ఓటు వేస్తారన్న సూచనలను అమె తిరస్కరించారు.

వరంగల్ బహిరంగ సభలో నాదెండ్ల ప్రభృతులకు రాళ్లదెబ్బలు

వరంగల్, అక్టోబరు 19: ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అయన సహచరులైన మాజీ మంత్రులు శ్రీ ఎం. శివశంకరావు శ్రీమతి ఎన్. రాజకుమారిలపై రాళ్లు దుర్వర్షం జరిగింది. పలితంగా వారు, శ్రీ నాదెండ్ల మద్దతుదారులు కొద్దిమంది స్వల్పంగా గాయపడ్డారు.

ప్రజలను కలుసుకునే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాదెండ్లవర్గం వారు ఈ రోజు సాయంత్రం ఇక్కడ బహిరంగసభను ఏర్పాటుచేశారు

గాయపడిన శ్రీ భాస్కరరావు తదితరులు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య చికిత్సపొంది అతిథి గృహానికి తరిగి వెళ్ళారు.

సభ ప్రారంభమవగానే ఎవరో సభా వేదికపైకి చెప్పు విసరడంతో సభలో గలభాజరిగి గంధరగోళ మేర్పడిందని అన్ని వైపులనుంచి విసరణ రహితంగ రాళ్లుపడ్డాయని పోలీసులు చెప్పారు. పోలీసులు కల్పించుకుని లాఠీఛార్జి జరిపి గుంపును చెదరగొట్టారు.

రాళ్ల దుర్వర్షంలోను లాఠీఛార్జిలోను మొత్తం 46 మంది గాయపడ్డారు. ఈ సందర్భంగా 39 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

అదే పోటు రేపు సభ జరిపేందుకు కె. డి. పార్టీ (నాదెండ్ల వర్గం) నిర్ణయించింది.

పరుచూరు సత్రం దాడాలో రామోజీరావుకు సమన్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: కేంద్రఇంధనశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ మేనల్ పరుచూరు సత్రం దాడాలో హైదరాబాద్‌నుండి వెలువడే ఆంగ్లదిన పత్రిక "న్యూస్‌టైమ్" ప్రధాన సంపాదకుడు శ్రీ రామోజీరావుకు, ఎకనమిక్ ఎడిటర్ ఆఫ్ ఇండియా శ్రీ జైదుదాసీకి నేడు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎ. పి. గాగ్నే సమన్లు జారీచేశారు.

శ్రీ జైదుదాసి వ్రాసిన వ్యాసాన్ని 'న్యూస్‌టైమ్' ప్రచురించింది.

అందులో శ్రీ శివశంకర్‌పై చేయబడిన అరోపణలు పరుచూరుపరం క్రిందకు వస్తాయని భావిస్తున్నామని మేజిస్ట్రేటు శ్రీ గాగ్నే తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఐ. పి. సి. 500/34 సెక్షన్ క్రింద ముద్దాయిపై తర్యి తీసుకోవానికి తగిన ఆస్కారాలు వున్నాయనే అభిప్రాయాన్ని కూడా మేజిస్ట్రేటు వెల్లడించారు. ఎత్రిక ప్రచురణ కర్తను దాని మేనేజరు ద్వారా పిలిపించాలన్నారు.

కాంగ్రెసు (ఐ)పై ఉమ్మడి అభ్యర్థులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19: రానున్న లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) అభ్యర్థులపై ఉమ్మడి అభ్యర్థులను పోటీకి నిలబెట్టేందుకుగాను ప్రతిపక్షాల సమైక్యతా సాధనకు మంచి అవకాశాలున్నాయని ప్రతిపక్షాల నాయకులు అన్నారు.

అయితే గుజరాత్‌లో శ్రీ వాజ్‌పేయి మాట్లాడుతూ ప్రతిపక్షాల కలివిడికి సానుకూలం లేదని, సీట్ల సర్దుబాట్లు మాత్రమే సాధ్యమని అన్నారు.

జనతాపార్టీ చిహ్నంపైనే పోటీ: శేఖర్

న్యూఢిల్లీ, అక్టోబరు 19: రానున్న లోక్‌సభ ఎన్నికలలో యునైటెడ్ ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలన్నీ జనతాపార్టీ ఎన్నికల చిహ్నంపైనే పోటీ చేయాలనేఅవగాహన మొదటినుంచీ వుందని జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పత్రికల వారితో అన్నారు.

17వ తేదీన జరిగిన ప్రధాన సమావేశంలో జనతా చిహ్నంపై పోటీ చేయాలనే నిర్ణయం జరిగినట్లు వెలువడిన వార్తలు నిజమేనా అని ప్రశ్నించగా ఆలాంటి లాంఛనమైన నిర్ణయం ఏదీ జరగలేదనీ, అయితే ఆ మేరకు మొదటి నుండి అవగాహన వుందనీ అయన అన్నారు.

ప్రధాన పక్షాల ఉమ్మడి కార్యక్రమం జరాదు చేయబడుతున్నదని. 28న జరిగే ఫ్రంట్ సమావేశంలో ఈ కార్యక్రమములో పాటు ఎన్నికల చిహ్నంపై కూడా లాంఛనంగా నిర్ణయం తీసుకోవటం జరుగుతుందనీ అయన అన్నారు.

ఇదిలా వుండగా ప్లానింగు సభ్యుడు శ్రీ సత్యేంద్ర నారాయణ్ సిన్హా సుపీమో జనతా పార్టీ అధ్యక్షపదవి నుండి తొలగించిన సందర్భంగా జనతా పార్టీతో తెగతెంపులు చేసుకున్న శ్రీ రాజనారాయణ తాను చేసింది, పొరపాటేనని ఒక పత్రికా ప్రకటనలో అంగీకరించారు.

శ్రీ సిన్హాకు, కాంగ్రెస్ చేతులారని శ్రీ చంద్రశేఖర్ వెల్లడించిన అనుమానం నిజమైందనీ అయనన్నారు.

"శ్రీ సిన్హాకు అన్యాయం జరిగిందనే భావంతో సెనుమరికొంత మంది అయనతో కలిసి రాష్ట్రీయ జనతాపార్టీని ఏర్పాటుచేశారు, అయన ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్‌లో చేరి మమ్మల్ని దగా చేశారు అని శ్రీ రాజనారాయణ అన్నారు.

ఇప్పుడు తాను జనతా లోక్‌దళ్ మధ్య ఐక్యత సాధించటానికి ప్రయత్నించ గలనని ఈ సందర్భంగా 18న శ్రీ చంద్రశేఖరిను కలిశానని. ఉభయ పార్టీలు ఎకం కాగలవనే ఆశాభావం తమకు వుందని శ్రీ రాజనారాయణ అన్నారు.

ఇం. కాం. కి విజయావకాశాలు

జంపెడ్‌పూర్ అక్టోబరు 19, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్(ఐ)కి విజయావకాశాలు బాగా వున్నాయని ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు.

పత్రికలవారితో మాట్లాడుతూ తాను అమేఠినుంచి పోటీచేస్తానని ఒకప్రశ్నకు సమాధానంగా అన్నారు. శ్రీమతి మేనకా గాంధి పోటీగురించి తమకు చెప్పలేదని అమె ఎక్కడినుంచో వచ్చి మరొకచోట పోటీ చేయవచ్చునని అయన చెప్పారు.

అసలైన గోవంతక్ పార్టీ

న్యూఢిల్లీ, అక్టోబరు 19 శ్రీ ఎం.సి. షింద్రే నాయకత్వానగల మహారాష్ట్రవాది గోవంతక్ పార్టీని అసలైన గోవంతక్ పార్టీగా ఎన్నికల కమీషను గుర్తించింది ఎన్నికల చిహ్నంగా నిచ్చెనం గుర్తును వారి పార్టీకి కేటాయించినట్లు ఎన్నికల కమీషన్ ఒక ఉత్తర్వు జారీ చేసింది,

శ్రీ షింద్రే పార్టీకి ప్రత్యర్థివర్గమైన శ్రీ శంకరా కకోడ్కర్ నాయకత్వానగల పార్టీ తమదే అసలైన గోవంతక్ పార్టీగా గుర్తించాలని. నిచ్చెనం గుర్తు తమకే కేటాయించాలని కోరింది.

పారిశుద్ధ్యం పనివారి నిరవధిక సమ్మె

హైదరాబాద్, అక్టోబరు 19: రాష్ట్రంలోని మునిసిపల్ పంచాయతీ కార్మికులు నవంబరు 12 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె జరపనున్నట్లు ప్రభుత్వానికి నోటీసు ఇచ్చారు.

మునిసిపల్, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రొవిన్షియలైజేషన్ చేయాలనీ, అదనపు సిబ్బంది నియామకాలు జరుపుతూ ఉన్న పేపర్లన్నీ తొలగించి సిబ్బందిని క్రమబద్ధీకరించాలనీ, మునిసిపల్ కార్మికులకు 117 వ జి. ఓ. ప్రకారం ప్రమోషన్ స్కేలు ఇవ్వాలని తమ కుటుంబ సంక్షేమ పథకాన్ని అమలు చేయాలనీ, గ్రూప్ ఇన్సూరెన్సు రూ 7501 మంది రూ. 10 వేలు చేయాలనీ, ఇండస్ట్రియల్ ఇన్వెస్టీ మొదలయిన 31 కోర్కెలతో సమ్మె నోటీసు ఇచ్చినట్లు రాష్ట్ర కన్వీనర్, పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు తెలియజేశారు.

రాష్ట్రంలో మునిసిపాలిటీలలోను, పంచాయతీలలోను సుమారు 40 వేల మంది పారిశుద్ధ్య పనివారు ఉన్నారు. వీరు తమ కోర్కెల సాధనకు 17, 18, 19, 21 లలో సమ్మెలు చేశారు. 83 లో సమ్మె చేసినప్పుడు సమ్మె విరమిస్తే కోర్కెలను పరిష్కరిస్తా మని 83 జూలై 14 న ప్రభుత్వం తెలిపింది. సమ్మె విరమించినప్పటికీ తమ కోర్కెలలో కొన్నిటికిమాత్రమే జి. ఓ. లు జారీ అయ్యాయనీ, తక్కిన జి. ఓ. లను గురించి ఎన్నిమార్లు అడిగినా ఫలితం లేకపోయిందనీ, సెప్టెంబర్ 20 లోగా జి. ఓ. లు ఇవ్వకపోతే సమ్మె సహా ప్రత్యక్ష చర్యకు దిగడం మినహాయింపు లేదని గత నెల 4 న తెలిపినప్పటికీ సమాధానం లేదనీ, అందువల్లసమ్మె యుక్తత్వదం లేదనీ ఈ నోటీసులో పేర్కొన్నారు.

రెవెన్యూ మంత్రికి తెలియకుండానే మహాయోగికి 1100 ఎకరాల దమిలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19: అమెరికాకు చెందిన మహేష్ యోగికి నాగార్జున సాగర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి 1100 ఎకరాలు నామమాత్రపు ధరకు అమ్మిన విషయం తమకు జ్ఞానం లేదని రెవెన్యూ శాఖమంత్రి శ్రీ పి. మహేంద్ర నాథ్ తెలిపారు.

శ్రీ మహేష్‌యోగికి 1 00 ఎకరాలు నామమాత్రపు ధరకు ముఖ్యమంత్రి అమ్మినట్లు మాజీమంత్రి శ్రీ టి. జనార్దన్ రెడ్డి చేసిన అరోపణను గూర్చి శుక్రవారం సచివాలయంలో పత్రికా విలేకరులు రెవెన్యూ మంత్రి శ్రీ మహేంద్ర నాథ్‌ను అడిగారు. శ్రీ మహేష్‌యోగికి 1100 ఎకరాలుభూమిని ఇచ్చినట్లు తనకు జ్ఞానం లేదనీ. అలా నవ్వటికీ తమ శాఖ అధికారుల నుండి వివరాలు తెలుసుకొని వీలైనంత త్వరలో తెలుపుతానని మంత్రి చెప్పారు.

మీకు తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందేమోనని ఒక విలేఖరి అనుమానం వ్యక్తం చేయగా, అలా ఎన్నటికీ జరగదనీ, రెవెన్యూ శాఖకు సంబంధించినంత వరకు ప్రతి పైలు తన వద్దకు వచ్చి వెళుతుందనీ. అయితే యోగిగారికి భూమి అమ్మిన వ్యవహారం తమ దృష్టికి రాలేదని అయన చెప్పారు, ఏప్రైవేటుకైనా ఒక అరోపణ వచ్చింది గనుక వాస్తవాలను ప్రజలకు తెలిపే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదనీ. తనకు వీలైనంత త్వరలో వివరాలు పత్రికలవారికి తెలుపుతానని మంత్రి చెప్పారు.

పంటల నష్టం వివరాలు:

రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షం వల్ల 68.6 శాతం విస్తీర్ణంలో మొగలి పెట్టి పంటలు దెబ్బతిన్నట్లు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ చెప్పారు.

అనావృష్టి సహాయ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 కోట్లు సరిపోలేదని అయన చెప్పారు. దీని వల్ల జిల్లాకు సుమారు కోటి రూపాయలు వంతున పంపిణీ అవుతుందనీ, అంతేగాక, పల్లా ప్రమాణాలకల బోర్డులకు గతంలో కేటాయించిన పల్లాకు కోటి రూపాయల మొత్తాన్ని గూడా ఉపాధి కల్పన, మంచినీటి కల్పన, పశుగ్రాసం, వ్యవసాయ రుణాలు, మొదలయిన పనులకు ఇచ్చు చేయబడుతుందని అయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 20 కోట్లలో గ్రామీణ నీటి సరఫరాకు రు. 5 కోట్లు, పట్టణ నీటి సరఫరాకు రు. 1 కోటి. గ్రామీణ పనులకు రూ. 3 కోట్లు జారీ మధ్యంతరపు నీటి పారుదలకు రూ. 9 కోట్లు, వ్యవసాయానికి రు. 1 కో, పూసార పరిరక్షణకు రు. 25 లక్షలు. అడవులకు రు. 25 లక్షలు కేటాయించినట్లు మంత్రి వివరించారు.

ఎం. జి. ఆర్. కోలుకోడానికి కొన్ని నెలలు పట్టవచ్చు

చెన్నై, అక్టోబరు 19: ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ పూర్తిగా కోలుకుని మామూలు కార్యకలాపాలు తిరిగి సాగించగలగాలంటే కొన్ని నెలలు పట్టవచ్చని అమెరికన్ వైద్య ప్రవీణుల బృందం నాయకుడు శ్రీ ఫ్రెడ్‌మన్ చెప్పారు. దూరదర్శన్‌లో జరిపిన గోష్ఠిలో ఇదివరకే జరిగేది కాదని. వారాలు, నెలలు పట్టుతుందని నుచించారు. శ్రీ రామచంద్రన్‌కు ఒక పోటులా వచ్చిందని, దాని మూలంగా మెదడులో ఒక చార ఏర్పడిందని. తనుక మామూలు జీవనం గడపాలంటే వారాలు నెలలు పట్టవచ్చని స్పష్టం చేశారు మెదడుకు జరిగిన దెబ్బ నయమయ్యాక ఫిజియోథెరపి అవసరమవుతుందన్నారు.

అయన నడవడం మట్లాడడం నేర్చుకోవాలన్నారు. ఇక్కడి వైద్యులు శ్రీ రామచంద్రన్‌కు చేసిన చికిత్స సరయిన దని. తమ కెంతో తృప్తి కలిగిందనని తెలిపారు. అంతకు ముందు అమెరికన్ వైద్యులు చేసిన చికిత్స ఏమీ లేదని వివరించారు.

ఈ బృందం నాయకుడు శ్రీ శ్రీపాద రావు తాము మరి కొంతకాలం ఇక్కడే వుంటామని చెప్పారు అయన స్వస్థలం బెంగుళూరు వెళ్ళి వచ్చారు.

ముఖ్యమంత్రి ఆరోగ్యం నిలకడగా వుందని, పెద్దమార్పు ఏమీ లేదని ఆరోగ్య మంత్రి శ్రీ హండే చెప్పారు.

కుమారి జయలలిత అనువత్రిలో 40,ని, నేపు వున్నారు, శ్రీ ఎం.జి.ఆర్. కులాసాగానే వున్నారని, అందోళన చెందవలసిన పనిలేదని తమకు అనువత్రి చెయిర్మన్ శ్రీ పి.సి. రెడ్డి తెలిపారని అన్నారు. ముగ్గురు అమెరికన్ ప్రవీణులు తిరిగి వెళ్ళిపోయారు.

అపోలో అనువత్రిలో విలేఖరులకు ప్రవేశం నిరాకరించబడింది. ఇద్దరు మంత్రులు కల్పించుకున్న మీదట లోపలికి కొద్దిమంది వెళ్ళగలిగారు. కాని మంత్రులు వెళ్ళగానే విలేఖరులను కూడా బయటికి పోమ్మన్నారు.

శ్రీమతి గాంధి ఇటీవల అనువత్రి సందర్శించినప్పుడు కొందరు పోలీసు అధికారులు అసలు విలేఖరులే ఇక్కడ పెద్ద సమస్యగా తయారయారని వ్యాఖ్యానించడం జరిగింది.

జాపనీస్ వైద్యుని రాక

ప్రపంచంలో కల్లా మెదడుకు చికిత్స చేయగల ప్రక్షీణులలో ఒకరయిన జాపనీస్ వైద్యుడు శ్రీ కానో శనివారం నాడు వస్తున్నారు, అయనకు ఇటువంటి రోగులకు చికిత్స చేయడంలో అపారమయిన అనుభవం వున్నదని శ్రీ పి సి. రెడ్డి చెప్పారు.

తప్పు దిద్దుకొన్న రెవెన్యూ మంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 19: రెవెన్యూ శాఖ అధికారులు ఆ శాఖ మంత్రికే అన్యాయం సమాచారం ఇచ్చి పెద్దలోపట్టిచిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

హైదరాబాదులోని జూబిలీహిల్స్‌లో చిరాన్‌పాలెస్ యజమాన్యం 95 ఎకరాల ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేసినట్లు సర్వేయర్ తనకు చెప్పినట్లు, రెవెన్యూ మంత్రి శ్రీ మహేంద్రనాథ్ కార్యదర్శులు త్రికరం పత్రికల వారికి చెప్పారు.

చిరాన్ పాలెస్ వద్దకు తాను వెళ్ళినప్పుడు ఆ ప్రాంగణంలోకి తనను అనుమతించలేదనీ, ఈ పాలెస్ యాజమాన్యం 95 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసినట్లు అక్కడి సర్వేయరు తనకు చెప్పాడనీ, వెంటనే ప్రహరీగోడ పగులగొట్టి ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా తన శాఖ అధికారులకు అక్కడిక్కడే ఆదేశాలు ఇచ్చానని మంత్రి అన్నట్లు చెప్పారు.

ఆ భూమి విపరీతంలో ఏమి జరిగిందో తెలుసుకొనేందుకు పత్రికావారు సచివాలయంలో వ్యక్తిగా ప్రతిపక్షాలు మంత్రిని కలువగా, అయన చెప్పిన సమాధానం పత్రికల వారికి అశ్చర్యాన్ని కలిగించింది.

అయన ఇచ్చిన సమాధానం ఏమి టంటే, ప్రభుత్వ భూమి 95 ఎకరాలు 1981 వ సంవత్సరంలోనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదిట.

ఇదెట్లా జరిగిందని విలేకరులు మంత్రిని అడగా, ఎవ్వడో బిక్షాం అన్నట్లు ప్రభుత్వంతీసుకొని, వారికి ప్రభుత్వ భూమిని 900 ఎకరాలు ఇచ్చినదనీ, అ ప్రభుత్వ భూమి చుట్టూ వారు ప్రహరీ గోడ కట్టుకొని, లోపల భవనాన్ని నిర్మించుకున్నారని చెప్పాడు. అ తర్వాత జరిపిన సర్వేలో 95 ఎకరాల ప్రభుత్వ భూమి చిరాన్ పాలెస్ భూమిలో అదనంగా కలిసి పోయినట్లు తెలిసిందనీ, అయితే దానియాజమాన్యం ప్రభుత్వ భూమి తమకు అవసరంలేదని చెప్పి దానిని ప్రభుత్వానికే అప్పగించారని చెప్పాడు.

అసు ఇటీవల అక్కడకు వెళ్లి నప్పుడు ప్రభుత్వ భూమిని వారు దురాక్రమణ చేసినట్లు చెప్పటంతో విషయమై కలెక్టర్ నివేదికను కోరామని, అయన పంపిన నివేదిక ప్రకారం ప్రభుత్వ భూమిని ప్రహరీగోడతో సహా 1982 లోనే వారు ప్రభుత్వానికి స్వాధీనం చేసినట్లు తెలిసిందని మంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్,
లాగింగ్ డివిజన్, సంద్యాల.

Re No. 815/84-L6 తేది 9-10-84

స్వల్పవ్యవధి అమ్మకము నోటీసు

ఈ ఆఫీసు అర్.సి. నం. 815/84-L6 తేదీ 29-3-84 నందు జారీ చేసిన జనరల్ సేలు నోటీసులోని నిబంధనలకు లోబడి, పేకు జాన్-పేకు తలలు, వెదురు మరియు అమ్మకము నిమిత్తం లభించగల ఎదైన ఇతర స్వాధీనపరచుకోబడిన తలలను 1984 అక్టోబరు నుండి 1984 డిశంబరు వరకుగల ప్రతినెలను ఎదురుగా చూపిన తేదీలలో ఈ క్రింద తెలిపిన అమ్మకం డిపోలవద్ద ఉ. 11 గం.ల నుండి బహిరంగ వేలం నిర్వహించబడును.

క్రమ సంఖ్య	అమ్మకం డిపో పేరు	అక్టోబర్ 1984	నవంబర్ 1984	డిశంబర్ 1984
1)	ప్రభుత్వ టింబరు డిపో రుద్రవరం.	7.11.84 25.10.84	4.12.84 22.11.84	18.12.84
2)	ప్రభుత్వ టింబరు డిపో, గాజులపల్లి	8.11.84 26.10.84	10.12.84 23.11.84	22.12.84
3)	ప్రభుత్వ టింబరు డిపో, వెల్గోడు	12.11.84 29.10.84	12.12.84 26.11.84	27.12.84
4)	ప్రభుత్వ టింబరు డిపో జైర్లూటి.	14.11.84 30.10.84	14.12.84 28.11.84	29.12.84

ఆసక్తిగల ప్రతిపాదారుడు ప్రాథమిక దరావతు సొమ్ము క్రింద రు. 5000 లను చల్లించవలెను.

(సం) కె. సి. అగస్టిన్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
DIPR No. 2065/Ad1/C2/84 లాగింగ్ డివిజన్, సంద్యాల.

సి. పి. డబ్ల్యూ. డి., హైదరాబాద్

భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఇ) హైదరాబాదు సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నెం.1, సికింద్రాబాద్, 2 వ అంతస్తు, నిర్మాణ్ భవన్, నుంచి జవాబు, హైదరాబాదు వారిచే సికింద్రాబాద్‌కి చెందిన అర్హతగల రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు మరియు ఎంఇఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పి. డబ్ల్యూడి యొక్క తగిన కేటగిరీల నుండి ఆయుటం రేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	టెండర్ ఫీజు	డిపాజిట్	బిలియు మొత్తం	కాంట్రాక్టు వ్యవధి	టెండర్ అమ్మకపు తేదీ
1.	జిన్స్ బి. ఇండిగూడ, హైదరాబాదు వద్ద కార్యాలయపు బ్లాక్ నందు లోపలి ఎలక్ట్రికల్ వైరింగులు & ఫ్యాన్లను ఎర్పాటు చేయుట, ఫైర్ అలారం సిస్టమ్‌తో పాటు ఎర్పాటు చేయుటతో సహా.	రూ. 5.84-93	రూ. 146.2	52	18 నెలలు	9-11-84 7-11-84

ఇండెంటు పారములను ఇతని కార్యాలయం నుండి ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలుపర్చి అవి పనిరోజులలోను పొందవచ్చును. వాన్ సి.పి.డబ్ల్యూడీగా మోడైన కాంట్రాక్టర్లు ఎటువంటి స్వభావంగల్గి, రూ. 5 లక్షలు లేదా అంతకుమించి బరీదులు పనులను విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేయు అనుభవం సర్టిఫికేట్లు కూడా యివ్వవలెను. దరావత్తును ఎదేని జాతీయం చేయబడిన బ్యాంకులు/షెడ్యూల్డు బ్యాంకు నుండి డిమాండు ప్రామిసరీ రూపంలో డిపాజిటు చేయవలయును.

ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ

ప్రభుత్వపశువుల ఫారము' మామునూర్, వరంగల్

పశువుల వేలము ప్రకటన

ఇందు మూలముగా తెలియ జేయటం ఏమనగా ఈ దిగువ కనపర్చిన పశువులను తేది 4-11-1984 ఆదివారం ఉదయం 10-00గంటల నుండి ప్రభుత్వ ఫారము మామునూర్ అవరణలో బహిరంగంగా వేలము చేయబడును.

		వేలము	అమ్మకము
1)	సంకర జాతి ఆవులు ...	4	—
2)	ముర్రా గేదెలు ...	2	—
3)	ముర్రా పెయ్యలు ...	1	—
4)	పంజర జాతి కోడెలు ...	—	3
5)	ముర్రా జాతి దున్నలు ...	2	3
6)	సంకర జాతి కోడెదూడలు ...	5	6
7)	ముర్రా పెయ్య దూడలు ...	1	—
8)	ముర్రా మగ దూడలు ...	—	5
9)	సంకర జాతి పెయ్య లేగలు ...	2	—
	మొత్తం	17	17

వేలము నిబంధనలు

1) వేలము పాటలో ఒక గంట ముందుగా వేలము పాడు వారు రు. 50/- అసిస్టెంటు డైరెక్టర్ గారి కార్యాలయములో దరావత్తు చెల్లించ గలరు.

2) వేలములో పశువులను కొనని వారికి వేలము ముగిసిన వెంటనే దరావత్తు డబ్బు తిరిగి యివ్వబడును.

3) వేలములో నెగ్గిన వారు, సరకు మొత్తం సొమ్ము మరియు అమ్మకపు పన్ను 4% సహా చెల్లించి వారి యొక్క పశువులను వెంటనే తోలుకొని పోవలెను.

4) ఏ పశువునైన కారణము చూపకుండా వేలము అపుటకు గాని, వేలము గడువు పొడిగించుటకు గాని ఫారము అసిస్టెంటు డైరెక్టర్ గారికి పూర్తి హక్కులు కలవు.

5) వేలములో చూపబడిన పశువులను వేలము చేయకుండుటకు పూర్తి అధికారము సౌకర్యము అసిస్టెంటు డైరెక్టర్ గారికి కలదు.

6) తగిన ధర రాని పక్షములో పశువును వేలము చేయకుండుటకు ఫారము అసిస్టెంటు డైరక్టర్ గారికి అధికారము కలదు.

7) వేలములో అమ్మబడు పశువులను ఎట్టి పరిస్థితిలో ఫారం అవరణములో వుంచరాదు.

(సం) ఎ. చంద్రమౌళి
అసిస్టెంటు డైరెక్టర్, ప్రభుత్వ పశువుల ఫారం మామునూరు,
DIPR No. 2015/Ad-1/C2/84 వరంగల్ జిల్లా.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editors S. Radha Krishna. Phones: 36992, 35867.

మారిషస్‌కు రాష్ట్రపతి వెంట రహీం ప్రయాణం

న్యూఢిల్లీ అక్టోబరు 19:

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ఈనెల 22 నుండి పదిరోజులపాటు మారిషస్ యిమెన్ రిపబ్లిక్ రెపెబ్లిక్ యిమెన్ అరబ్ రిపబ్లిక్‌లో అధికార హోదాలో పర్యటించనున్నారు. ఆయన వెంట విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ ఏ. ఏ. రహీం వెళ్ళారు.

విదేశాంగశాఖ కార్యదర్శి (ఆర్థిక వ్యవహారాలు) శ్రీ రమేష్ భండారీ నాయకత్వంలో అన్నతరాయి అధికార ప్రతినిధి వర్గం కూడా రాష్ట్రపతి వెంట వెళ్తున్నది.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రిందగల పనులను చేయుటకు గాను 26-10-84 నాటికి దరఖాస్తులు గారిసన్ ఇంజనీర్ (ప్రాజక్టు) (1) ఆర్ & డి. కంటన్‌మెంట్, హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి. (1) డి ఎం ఆర్ ఎల్. హైదరాబాదు వద్ద సెంట్రల్ ఎయిర్ కండిషన్ ప్లాంటుకు ప్రత్యేక మరామత్తులు అంచనా ఖరీదు రు 2.5 లక్షలు (ఎంఇఎస్ షెడ్యూలుకు సమానంగా) (రెండులక్షల ఎనిదేల రూపాయలు మాత్రం. (2) హైదరాబాదు వద్దగల డిఆర్‌డిఎల్ కాంప్లెక్సు నందు వెలుగులకు విద్యుదీకరణ, పీ వీటింగ్ మరియు కొన్ని యితర పనులు పని అంచనా ఖరీదు రు. 3.00 లక్షలు (ముప్పులక్షల రూపాయలు మాత్రం) (ఎంఇఎస్ షెడ్యూలుతో సమానంగా) (3) హైదరాబాదువద్ద డి ఆర్ డి ఎల్ కాంప్లెక్సునందు రోడ్డును వెడల్పు చేయుట పని అంచనా ఖరీదు రు. 12 లక్షలు (పన్నెండు లక్షల రూపాయలు మాత్రం) (ఎం ఇ ఎస్ షెడ్యూలుతో సమానంగా) ఎంఇఎస్ జాబితాలో నమోదుకాని కాంట్రాక్టర్లు తమ దరఖాస్తులతోపాటు యితర డిపార్టు మెంటులతో నమోదైనట్లు లెటర్ కాపీలు, ఇన్ కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు, ఆర్థిక వనరులు మరియు గత రెండేండ్లలో చేసివున్న పనుల వివరాలను ఏ అధికారి పర్యవేక్షణలో చేపట్టినది తెలియ జేయు వివరాలు జత పర్చి పంపవలెను. మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్‌వారిచేత స్టాండింగ్ సెక్యూరిటీ లేని కాంట్రాక్టర్లు ప్రతిపనికి టెండరుతోపాటు డిపాజిట్ చేయవలసిన దరావత్తు సొమ్ము ప్రమాణము రు 5,000 రు. 6,000 మరియు రు. 15,500.

DAVP 686(109)/84

డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవెలెప్‌మెంట్ లేబొరేటరీ

హైదరాబాద్.

టెండరు నం. DRDL/2602/A/GEN. టెండరు డాక్యుమెంట్లలోపల వివరించిన ప్రకారం లేబోరేటరీ భవనం లోపల అంతస్తులు, టాయిలెట్లు, రోడ్లు, లాన్సు, డ్రెయిన్సు, గ్యాప్‌ఫిల్స్ మరియు ఉడెన్ పార్టిషన్లను తుడుచుట మరియు శుభ్రపర్చుటకు, యిటువంటి పని చేయుటలో అనుభవంగలవారి నుండి ముఖ్యంగా ఎంసిహెచ్ హైదరాబాదునందు రిజిస్టర్డైన వృత్తి నిపుణులు కాంట్రాక్టర్లనుండి సీలుపేసిన టెండర్లు 31-10-84 నాడు సా. 2 గం.ల వరకు డైరెక్టర్, డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలెప్‌మెంట్ లేబొరేటరీ, కంటన్‌మెంట్, పోస్టు, హైదరాబాద్-500258 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 6 లక్షలు. దరావత్తు సొమ్ము రు. 6,000 నిలిపియ కాలం కాంట్రాక్టరుగా ట్రయల్ వర్తితమైన 6 నెలలు అయితే ఒక సంవత్సరంవరకు పొడిగింపబడును, టెండర్లు అదేరోజు సా. 2.30 గం.లకు తెరవబడును. అనుభవంకు సంబంధించిన అన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు వగైరా జతపర్చిన దరఖాస్తు దారులు మాత్రమే పర్చి, రు. 25 చెల్లించి (తిరిగి యివ్వబడదు) డైరెక్టరు, డిఆర్‌డిఎల్, హైదరాబాదు వారి నుండి అపీసు వేళలో టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను పూర్తిగాగాని, లేదా పాక్షికంగాగాని, తిరస్కరించేందు కై డైరెక్టర్, డి ఆర్ డి ఎల్ వారు అధికారం కల్గియున్నారు. టెండరు డాక్యుమెంట్ల సరఫరా నిమిత్తం మని యార్డర్లు/డ్రాఫ్టు చేసిన దిమాండుడ్రాఫ్టు సగదును డైరెక్టర్, డిఆర్ డి ఎల్, హైదరాబాద్ వారికి పంపవలెను. ఏదైనా యితర సమాచారం కావసిన పక్షంలో అట్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారిని స్వయంగాగాని, లేదా ఫోన్ 49021 ఎక్స్‌టెన్షన్ నం. 250 పైనగాని ఆన్ని పని రోజులలో సా. ఉ. 8-30 గం. మరియు 4.30 గం.ల మధ్యను రెండవ శనివారాలు మినహాయించి అన్ని శని వారాలలోను ఉ 8-30 గం. నుండి మ. 1-15 గం.ల మధ్య సంప్రదించవచ్చు.

davp 686(204)/84

తూర్పు నౌకాదళం అభివృద్ధి పథకాలకు రు. 52 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 19: భారత నౌకాదళాధిపతి ఎడ్మిరల్ ఒ. ఎస్. దాసన్ విశాఖపట్నంలో ఈ రోజు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళం అభివృద్ధి పథకాలకు ఈ సంవత్సరం 52 కోట్ల రూపాయలు కేటాయించబడిందని చెప్పుకొచ్చారు.

నౌకాదళంలో పని చేస్తున్న అధికారులు ఇతర ఉద్యోగులకు వసతిసౌకర్యాలు కల్పించడం ప్రధానమైన కర్తవ్యంగా భావించారు. విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళం అభివృద్ధి కార్యక్రమాలకు కానుకిన భవనాలకి, ఉద్యోగుల వసతి భవనాలకి వెయ్యి ఎకరాల భూమి అవసరం ఉందని ఎడ్మిరల్ దాసన్ అన్నారు. భారత నౌకాదళాధిపతిగా ఈ నౌకాదళపు పదవి విరమణచేస్తున్న సందర్భంగా విలేకరులు చెప్పుటకు అడ్మిరల్ దాసన్ విశాఖపట్నానికి విచ్చేశారు.

ఈ సందర్భంగా పత్రికల వారితోమాట్లాడుతూ నౌకా దళంలో పని చేసే ఉద్యోగుల ప్రాథమిక అవసరాలు తీర్చనిదే, నౌకాదళం ఎంచుకున్నట్లు పనిగా రూపొందదని ఆయన అన్నారు. ఉద్యోగుల జీతాలు, ఇతర అలవెన్సులు పెంచే విషయం సేకమాషన్ పరిశీలిస్తోందని ఆయన వెల్లడించారు. ఉద్యోగుల వసతి, వైద్య సదుపాయాలు, ఉద్యోగుల పిల్లలకువిద్యాసౌకర్యాలను అభివృద్ధిపరచడంపై ప్రస్తుతం పరిశీలించబడుతోందని అన్నారు.

నౌకాదళం అధ్యక్షులను వివరిస్తూ భారత సముద్ర శాంతి సముద్రంగా ఉంచడమే మన నౌకాదళం లక్ష్యమని అన్నారు. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం భారతదేశానికి దక్షిణ మధ్య ఆర్థిక సముద్ర మండలంవలన సముద్రపై వచ్చే బాధ్యతలు పెరిగాయని సముద్ర గర్భంలోని ఖనిజాలకు రక్షణకు దేశ ప్రయోజనాలకు వినియోగించుకోవలసిన గురుతర బాధ్యత భారత దేశంపై పడిందని ఆయన అన్నారు.

భారతనౌకాదళాధిపతి విశాఖపట్నంలోని రక్షణ స్థావరాలను సందర్శించారు. అడ్మిరల్ దాసన్ వెంట తూర్పు నౌకాదళాధిపతి వైస్ ఎడ్మిరల్ నాక్ కర్ణి కూడా ఉండి వివిధ విషయాలను వారికి వివరించారు.

నెలలోగా తిరుపతి వరకు కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఎలక్ట్రిక్ రైలుగా పొడిగింపు

హైదరాబాద్, అక్టోబరు 18:

నెలలోగా రేణిగుంట-తిరుపతి రైలు మార్గం విద్యుద్దీకరణ పూర్తి, తరువాత కృష్ణా ఎక్స్‌ప్రెసును ఎలెక్ట్రిక్ రైలుగా 21 పెట్టెలతో తిరుపతి వరకు నడపడం, విజయవాడ, బల్లార్షా రైలుమార్గం విద్యుద్దీకరణ, హైదరాబాదులో ఇన్‌లాండ్ కంటెయినర్ డిపో ఎర్పాట్లు, హైస్పీడు పెట్టెలు లభించగానే ఈస్టీకోస్టు ఎక్స్‌ప్రెసునురిలంకవేగంగా నడపడం జరుగుతుందని డివిజనుపరిధిలో రైల్వే అధికారులు రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలి రైల్వే కమిటీ, కమ్యూనికేషన్ల సంఘం సమావేశంలో హామీలు ఇచ్చారు.

ఈ సంఘం రాష్ట్ర వాణిజ్య మండలాల సమాఖ్య మాజీ అధ్యక్షులు శ్రీ వి. సీతారామస్వామి అధ్యక్షతన ఈ నెల 2న రట్‌క్ హోటల్‌లో జరిగింది. ప్రస్తుతా దక్షిణాది శ్రీ డి. సీతారామయ్య హాజరయ్యారు.

హైదరాబాద్ రైల్వే డివిజను పరిధిలో విద్యుదీకరణ పూర్తి, తరువాత కృష్ణా ఎక్స్‌ప్రెసును ఎలెక్ట్రిక్ రైలుగా 21 పెట్టెలతో తిరుపతి వరకు నడపడం, విజయవాడ, బల్లార్షా రైలుమార్గం విద్యుద్దీకరణ, హైదరాబాదులో ఇన్‌లాండ్ కంటెయినర్ డిపో ఎర్పాట్లు, హైస్పీడు పెట్టెలు లభించగానే ఈస్టీకోస్టు ఎక్స్‌ప్రెసునురిలంకవేగంగా నడపడం జరుగుతుందని డివిజనుపరిధిలో రైల్వే అధికారులు రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలి రైల్వే కమిటీ, కమ్యూనికేషన్ల సంఘం సమావేశంలో హామీలు ఇచ్చారు.

ఈ సంఘం రాష్ట్ర వాణిజ్య మండలాల సమాఖ్య మాజీ అధ్యక్షులు శ్రీ వి. సీతారామస్వామి అధ్యక్షతన ఈ నెల 2న రట్‌క్ హోటల్‌లో జరిగింది. ప్రస్తుతా దక్షిణాది శ్రీ డి. సీతారామయ్య హాజరయ్యారు.

చెలిఫోన్ల కోసం ప్రస్తుతం వున్న 30 వేల మంది వెయిటింగ్ లిస్టును వచ్చే నెల నాటికి తగ్గించడానికి ప్రయత్నిస్తామని హైదరాబాద్ టెలిఫోన్స్ డివ్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ స్వామినాథన్, టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. నందా సూచించారు.

రైల్వే ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్స్ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు శ్రీ సి.వి. నీలా రాజయ్యస్వామి మాట్లాడుతూ, సూపర్ ఫాస్ట్ రైళ్ళు సమయానికి నడుపుతున్నారు. సమయాన్ని పాటించడం అవసరమన్నారు. హైస్పీడు పెట్టెలు లభించగానే హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్ 24 గంటలలో గమ్యం చేరుకునేట్టు చేయడం సంభవమని చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ శ్రీ కృష్ణస్వామి తెలిపారు.

నిజామాబాద్, ఏలూరు తదితరులలో వున్న టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలను ఆటోమాటిక్‌గా మార్చడానికి, విశాఖపట్నం కాకినాడ, గుంటూరు, విజయవాడలలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామని టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. నంద తెలిపారు. 1988 మార్చికి విజయవాడ, గుంటూరులలో ట్రంక్ ఆటో ఎక్స్‌ఛేంజీలు పని చేస్తాయని ఆయన అన్నారు.

రైల్వే ప్రయాణీకులకు తగినన్ని బెర్తులు కలిగి వుండాలని ముఖ్యంగా ఉదయం 7.8 గరటల మధ్య ట్రంక్ కాల్సుకు పూర్వం ఉన్న తగ్గింపులేట్లను పునరుద్ధరించాలని శ్రీ డి. సీతారామయ్య కోరారు.

కేంద్ర, రాష్ట్రాల సమస్యలపై చట్టబద్ధమైన జాతీయ మండలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18

కేంద్రం-రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికపై చట్టబద్ధమైన జాతీయ మండలిని ఎర్పాటు చేయాలని ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ సర్కారియా సంఘానికి సిఫార్సు చేసింది.

ఈ మండలికి భారతదేశ ఉప రాష్ట్రపతి అధ్యక్షులుగా ఉండాలనీ, దీనిలో ప్రధాన మంత్రి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండాలనీ, అవసరమైతే కొందరు సభ్యులను కో ఆప్ట్ చేసుకోవచ్చునని ఈ సంస్థ గురువారం సర్కారియా సంఘానికి పంపిన వినతిపత్రంలో సూచించింది.

ఈ మండలి కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన అన్ని విషయాలు, సమస్యలు చర్చించి, తన సిఫార్సులను రాష్ట్రపతికి సమర్పించాలనీ, మండలి వార్షిక నివేదికను పరిశీలనార్థం పార్లమెంటుకు సమర్పించ లని సూచించబడింది.

ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ అధ్యక్షులు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. గంగాధరరావు, సంస్థ కార్యదర్శి డా. టి. సూర్యనారాయణరావు గురువారం ఇక్కడి పత్రికా ప్రతినిధులతో సర్కారియాసంఘానికి సమర్పించిన వినతి పత్రాన్ని అందజేశారు.

రాజ్యసభకు సభ్యులను నామినేట్ చేసే పద్ధతి ఉండకూడదనీ రాజ్యసభలో ప్రతి రాష్ట్రానికి సమాన సంఖ్యలోనే సభ్యుల ప్రాతినిధ్యం ఉండాలని ఈ వినతి పత్రంలో సూచించారు.

ప్రకాశకా సంఘం కేంద్ర ప్రభుత్వం లోని ఒకశాఖగా ఎని చేయాలనీ అది ఒకస్వతంత్ర ప్రవత్తిగల సంస్థగా కొనసాగుతూ స్థాయిలో ఉండాలని పేర్కొనడం జరిగింది. అంతేగాక రాష్ట్రాలలో ప్రకాశకా సంఘాలు కూడా ఉండాలనీ, అవి జాతీయ స్థాయిలోని ప్రకాశకా సంఘంతో సంప్రదిస్తూ ఉండాలని సూచించడం జరిగింది.

అంతేగాక జాతీయాభివృద్ధి మండలి చట్టబద్ధమైన సంస్థగా ఉండాలనీ, దానికి ప్రధాన మంత్రి లేదా అధ్యక్షత్వం వహించాలనీ సూచించబడింది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రకాశకా అర్థికశాఖల మంత్రులకు గూడా అందులోస్థానం కల్పించాలి, ప్రకాశకా సంఘం చేసే సిఫార్సులను అమోదించే అధికారులు ఆ మండలికి ఇవ్వాలని ఈ వినతి పత్రంలో సూచించడం జరిగింది.

రాష్ట్ర గవర్నర్ పదియామనాన్ని గూర్చి ప్రస్తావిస్తూ గవర్నర్ పోల్ నిపాత్ర చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభలోని ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన మంత్రితో ఒక సంఘాన్ని ఎర్పాటు చేయాలి సూచించబడింది అయితే రాష్ట్రముఖ్యమంత్రుల అభిప్రాయాలతో సహా ఆ సంఘం చేసిన పేర్లను రాష్ట్రపతికి సమర్పించాలనీ ఆ పేనల్ నుండి రాష్ట్రపతి ఒకరిని గవర్నరుగా నియమించాలనీ, ఈ విధానాన్ని రాజ్యాంగంలో పొందుపరుస్తూ అవసరమైన సవరణ చేయాలని కూడా ఈ సంస్థ సర్కారియా సంఘానికి సూచించింది.

ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ గత ఏప్రిల్‌లో నిర్వహించిన ఒక సదస్సులో కుట్రంగా, మరింత హేతుబద్ధంగా, సంయుక్త రాష్ట్రాల సిద్ధాంతాలను పొందుపరుస్తూ రాజ్యాంగాన్ని రూపొందించుకోవలసిన అవసరాన్ని వ్యక్తపరచడం జరిగిందని ఈ సంస్థ పేర్కొనడం జరిగింది.

ఎన్టీఆర్ బందువులే మాపై దాడిచేశారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబర్ 19:

కడపలో శ్రీ నారెడ్ల భాస్కరరావు వర్గం మీద దాడి చేసింది శ్రీ ఎన్. టి. రామారావు బందువులు అయినపాల్టికి చెందిన కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి శ్రీ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, రాజకుమారి నేడు స్పష్టం చేశారు.

శ్రీ భాస్కరరావు వర్గం మీద జరిగిన దాడిలో తమవాళ్ళు కొందరు ప్రమేయం లేని ప్రజలు దాడి చేశారని, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చేసిన ప్రకటన సు అమె ఖండించారు.

సంవత్సరం లోమ్మిగిలి నెలల పాటు శ్రీ రామారావు వెంటనుండి ఆయన ఇంట్లో తిరిగినందునల్ల అయనకు ఎవరు బందువులో ఎవరు కారో తమకు బాగా తెలుసు అని తన కళ్ళకు ఇంకా చత్వారం రాలేదని అమె విలేకరులతో చెప్పారు.

తిరుపతిలో తమమీద దాడి చేయించింది చంద్రబాబునాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడని ఆ దాడిలో లక్ష్మీ నాయుడు మాజీ కానిస్టేబుళ్ళుడు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు, వీరస్వామినాయుడు, లక్ష్మీనాయుడు కూడా ఆ దాడిలో పాల్గొన్నారని అమె తెలిపారు.

తిరుపతిదేవస్థానం పరిధిలో ఎన్నడూ జరగని విధంగా అగౌరవిగేట్లు మూసివేసి యాత్రికులను రాకుండాచేసి గుండాలతో దాడి చేయించారని అమె చెప్పారు.

మహిళా కానిస్టేబుళ్ళు అన్నైనా గూడకుండా తన పక్కన లాగారని అమె అన్నారు. గుండాలతో పెద్దిరెడ్డి రాళ్ళతో దాడి చేయించారని శ్రీ భాస్కరరావు రక్షకులు ఆయనను కాపాడితే తన కారు డ్రైవర్ తనను కాపాడారని అమె తెలిపారు.

ఒకవేళ తమ ప్రాణాలు పోయిఉంటే భాస్కరరావు వర్గం వారికి రివాల్వర్ లైసెన్సులు ఉన్నవని ఆరోపిస్తూ అంటున్న శ్రీ హరిరామజోగయ్య, శ్రీ ఎన్. టి. రామారావుగారి కూడా తప్పక వహించేవారా అని అమె ప్రశ్నించారు.

శ్రీ భాస్కరరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుమారు 40 మందికి రివాల్వర్ లైసెన్సులు లభించాయని వాటిని ఉపసంహరించాలని శ్రీ హరిరామ జోగయ్య చేసిన ప్రకటన అర్థరహితంగా కూడుకున్నదని మాజీ మంత్రి శ్రీ వి.వి. నారాయణరెడ్డి అన్నారు.

రివాల్వర్ లైసెన్సులు జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు, పోలీసు కమిషనర్ వారిచేస్తారని తెలుసుకోవడం విచిత్రమని, శ్రీ హరిరామజోగయ్య మంత్రిగా ఉండగానికి అర్హుడైన కానిస్టేబుళ్ళు శ్రీ దగ్గుబాటిచౌదరి వ్యాఖ్యానించారు.

అనంతపురం తెలుగుదేశం పార్టీ సంతాపం

అనంతపురం, అక్టోబరు 19

స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థానిక కానిస్టేబుళ్ళు శ్రీ డి. నారాయణస్వామి, మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. రామకృష్ణ తెలుగు దేశం పార్టీ పట్టణ పార్టీ కార్యకర్తలు, అభిమాన సంఘం వారు, యువత వారు సమావేశంలో శ్రీమతి నవ జాతరం నిరాణం పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జె. అదినారాయణ తమ సంతాపాన్ని ముదాసుకు వెళ్ళి శ్రీ యస్. టి. రామారావుకు తెలిపి వారి సతీమణికి ధైర్యాగానికి గాను వారి ఓదార్చారు.

గుంతకల్లు బ్రేక్ ఇన్‌స్పెక్టరేట్ పోస్టు ఖాళీ ఉన్నదని పత్రికలలో వచ్చినందున జిల్లా తెలుగుదేశం పార్టీ చైర్మన్ శ్రీ డి.అదినారాయణ కృషివలన వెంటనే ఇన్‌స్పెక్టర్‌ను అడిషనల్‌గా నియమించారు. (పి.)

హోటల్ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షుని అరెస్టు

హైదరాబాదు, అక్టోబరు 18

హైదరాబాదు హోటల్ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వెన్నపోతవరపు హోటల్ దర్బార్ కాంటినెంటల్ నిజాం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ దేశాయి పోలీసులు అరెస్టు చేసినట్లు హోటల్ మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కె. లోను ఒక ప్రకటనలో తెలిపారు.

పేద హోటల్ దర్బార్ కాంటినెంటల్ యందు పికెటింగు చేస్తుండగా అరెస్టు చేయబడ్డారు 4 నెలల క్రితం అప్పటంగా పికెటింగు చేయబడిన కార్మికులను తిరిగి పనిలో చేర్చుకోవాలని కోరుతూ హోటల్ కార్మికులు గత పక్షం రోజులుగా శాంతియుతంగా పికెటింగు జరుపుతున్నారు

యాజమాన్యంతో జోక్యం కలిగించుకుని పికెటింగులందు కార్మికులను తిరిగి పనిలో చేర్చుకునేట్టు చూడాలని శ్రీ బోస్ తన ప్రకటనలో కోరారు.

వారిని తిరిగి పనిలో చేర్చుకునేంత వరకు ఆందోళన ఉధృతం చేయబడుతుందని. జంటనగరాలలోని హోటల్ కార్మికులంతా ఆ దోళనలో పాల్గొంటారని ఆయన తెల్పారు.

హోటల్ గదిలో విద్యార్థిని మృతదేహం

బెంగుళూరు, అక్టోబరు 19:

కోలంలో విశ్వ విద్యాలయ విద్యార్థిని కుమారిమార్గరెట్ మాజిసిజుదవారం ఇక్కడ అమె ఉంటున్న ఒక హోటల్‌గదిలో మృతి చెందినట్లు కనుగొనబడింది.

15 సంవత్సరాల వయస్సుగల ఈమె డాక్టరేట్ డిగ్రీలో థీసిస్ తయారు చేయడంకోసం ఇక్కడికి వచ్చింది అమె మృతదేహం లాయిలెట్ గదిలో కనుగొన్నట్లు పోలీసులు చెప్పారు. ఇది హత్య ఎమాత్రం కాదని వారు తెల్పారు

రెండురోజులనుంచి అమెగదికి తాళం వేసి ఉంది బధవారం ఉదయం ఆగదిలో ది దుర్వాసన రావడంతో హోటల్ యాజమాన్యం పోలీసులకు ఈ విషయం తెలియజేశారు.

గదిలోపలివైపు గొళ్ళెంపెట్టి ఉంది. పోలీసులు తలుపులు బద్దలుకొట్టారు, గదిలో ఉన్న కొన్ని మందులను వారు స్వాధీనం చేసుకున్నారు.

మాజిసి మరణవార్త అమె బంధువులకు తెలియచేయబడింది.

డైరెక్టర్ జనరల్ నేషల్ ప్రాజక్టు, విశాఖపట్నం

విశాఖపట్నంనేవల్‌డాక్‌యార్డునకు జాక్స్ (Jacks) ఎర్పాటుచేయుటకుగాను ఇండెంట్లు కోరేచోయుటకుగాను ఎంఇఎస్, సి.పి.డబ్ల్యూడి, డిజిఎన్‌పి, రైల్వే మరియు పోర్టు ట్రస్టు డాక్‌యార్డులలోగల సరియైన అర్హత గల కాంట్రాక్టర్లు సంబంధిత కాస్టులు 29-10-84 వరకు కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు: 2.88 లక్షలు. దరావత్తు సొమ్ము రు 6000 ఇతర వివరాలు 10-10-84 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌నందు చూడవలెను. పనుల ట్రేడ్ జర్నల్‌నందు తెలిపిన వివరాలలో లేని పెండ్లు పరిశీలించబడవు.

davp (681(73)/84

నోటీసు

సబార్డినేట్ జడ్జివారి కోర్టు నందు : రంగారెడ్డి జిల్లా బేగంపేట, హైదరాబాదు

O. S. No. 684 of 1983

Between

స్టేట

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

రాఘవేంద్రరావు — సుదర్శన్-70 అంధకారం, మీరాడీలక్స్, కొదమ, కొదార్కు, శ్రీదేవి
పురానా రోడీ — డీలక్స్, చిత్రాంజలి, మీరా, సత్యం, రాధిక
జస్టిస్ చౌదరి — కిష్కింధకాండ్
జస్టిస్ చక్రవర్తి — స్వామి
కుటుంబం — జగన్
కొత్తఅల్లుడు — సంగం
తప్పుతాండు — సెలెక్ట్
గంగిరోట రహస్యం — శ్రీలక్ష్మి
ధారావి — నర్తకి
కొండవీటి సింహం — షాషియేబ్
నాగు — దేవి, మీరా, రాధిక, షా డిటేక్ట్, అంజలి, రామచంద్రా, యశోధర, సత్యం, ప్రకాశ్. రాజ్యలక్ష్మి.
స్వాతి — సుదర్శన్ 85
కంటకాగదా — కిశోరి, మనోహర్, సుధా
భారతంలో శంఖనాదం — సంధ్య-70 రాజేశ్వర్.
అభిమన్యుడు — సంధ్య-85, పల్లాలు ప్రియురాలు — వెంకటేశ్ మంగమ్మగారిమనవడు — బాలకృష్ణ
అనకలి — చిత్రాణి
రారాజు — అమర్

హిందీ :

నయా కదమ్ — రాహుల్, మిలన్, కమలి, కిడుపుల, రాజ్ కిలక్స్, అజాబ్ అల్కా, సుమతి
లైలా — దిలీప్, పాపు, గోకుల్, ప్రభాత్, ఉమా, సూపర్ సురేష్
మేరా ఖాన్ మేరా దేశ్ — శ్రీరమణ
చేవక్ — అశోక్
మైరా నాదర్ — పాలస్, కిశోరి, ప్లాకా, బసూ
సన్నీ — సరోజ్-85, అప్సా, లంకా, లక్ష్మీదేవి — చిత్రాంజలి, నటరాజ్, దీప్తార్ — సప్తరంగ్
గుంగా — జమ్మూ
రతీలక్ — సుధీర్ దీపక్
దుర్గా — పద్మేశ్వరి మంజు, శేరిమహల్ దీపక్ — వెంకటరమణ
అతిథి అవాజ్ — రామకృష్ణ-85, హీరా — సన్ను
పగలీ — మహేశ్వరి
అంగార్ రాహుల్ — మార్వా.
సంపూర్ణ రామాయణం — ప్రకాష్
రోహిణి మహిదాల్ — సత్య

ఇంగ్లీషు :

అకీమాన్ స్ట్రీట్ — ప్రభాత్-70
డ్రయివర్ — ప్లెజింగ్
వైల్డ్ వీవర్స్ — శాంతి
హంట్రెడ్ రైఫిల్స్ — పద్మావతి అనంద్
ది హంటర్స్ ఆఫ్ ది గోల్డన్ కోబ్రా — శ్రీనివాస
హ్యారికేన్ — సంగీత్ 70
ఎక్సు కాలిబర్ — టివోలి

మలయాళం :

సెక్స్ స్టార్స్ — డ్రీంలాండ్, లిబర్టీ

ఉదయం సినిమాలు

తెలుగు :

పూనారోడీ — నవరంగ్
బంగారు కాపురం — శ్రీరమణ
శ్రీకృష్ణావతారం — శారదకాను
రాధమ్మ పెళ్లి — అశోక్
కన్యాశుల్కం — వెంకటరమణ
బంధాలు అనుబంధాలు — నటరాజ్
బాల భారతం — వెంకటేశ్
ఇల్లాలు ప్రియురాలు — అంజలి
ఖుదా — శాంతి
కోరికలే గుర్రాలయితే — మీరా
సిల్క్ సిల్క్ సిల్క్ — బాలాజీ
బడిపంతులు — విక్రాంతి
భక్తకన్నప్ప — సత్యం
దొరికితే దొంగలు — శ్రీనివాస
బందిపోటు — పద్మావతి
దొంగలదోపిడి — లంకా
చదువుకున్న — సంధ్య 85
నేను నాకోడు అతనికి — దీపక్
చదరంగం — ప్రభాత్
స్వాతి — మంజు, రామకృష్ణ
బిజ్జపడకుమా — సూర్యనారాయణ.
కంచు కాగడా — సూర్యా 70
అందం సౌభాగ్యవతి — రాజేశ్వరి
మంగమ్మగారి మనవడు — సుధీర్, మనోహర్
బొమ్మరిల్లు బ్రహ్మచారి — పద్మ 70
రాకాసి లోయ — సదర్లాండ్

హిందీ :

లీడ్ సాల్ ఫాస్ — లంకా
ఫ్రీ పాల్కిన్ — పాలస్
ఇజ్జతుల్లాన్ — సంతోష్
అందర్ బాహర్ — సంగీత్
ఏస్, లంబా రేస్ — జమ్మూ
డిస్కో డాన్సర్ — పరమేశ్వరి
అప్సానాదోదిల్ కా — సత్య
అర్థసత్య — స్వప్న
ఏక్ జాన్ హైహమ్ — ప్రభాత్-70
లేకిన్ — మహేశ్వరి.
మూజ — నటరాజ్
రాజు కసం — అనంద్
దాదీ — రామకృష్ణ 70

కర్నూలుజిల్లా సహకార బాంక్ 16వ శాఖను కృష్ణనగర్‌లో ప్రారంభిస్తున్న శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి. దోణాచలం ఎం. ఎల్. ఏ. ఆంధ్రప్రదేశ్ సహకార బాంక్ అధ్యక్షులు శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి ఎం.ఎల్.ఏ. అళ్ళగడ్డ, మరియు బాంక్ ఏ.జి.యం. మహ్మద్ అలి, నంద్యాల్ బాంక్ మేనేజర్ శ్రీ రాధాకృష్ణ మూర్తి మొదలగువారు

పులివెందుల సమితిలో కాలినడకకు కూడ పనికిరాని రోడ్లు

పులివెందుల, అక్టోబరు 19

అనంతపురం నుంచి పులివెందులకు రోజూ కొన్నివందల మంది రకరకాల పనుల మీద వెళ్లుతుంటారు. విద్యార్థులు పుస్తకాలకోసం, వైద్యం కొరుగానులు మొదలైన సాధారణాంశాలకోసం, వ్యవసాయ పనులు అత్యవసర వస్తువుల కొనగోలు కొరకు ఇతరులు సమితిఆవరణకు రాజాకాపీసు వద్దనుంచి ఇలా ఎంతోమంది వస్తుంటారు. ఇవన్నీ బహుశా నడిచేయే.

కొన్ని వస్తువులతో ఎక్కువ దూరం ప్రజానీకానికి బాధాకరం. ఎడతరంగా పదేళ్ళుగా క్రితం మేనెలలో రోడ్లు గుంటలతో నిండి లోతుగా తరంగా ఉంది. కష్టం ఎక్కడ పోస్తామనుకుంటోనని తపనం.

ఈ వర్షాలోడ్డుగురించి జిల్లాపరిషత్తు అధికారులకు ఇతరులకు ఎన్నిసార్లుమొర పెట్టినా అరణ్యరోదనమయింది.

ఇదిలా వుండగా, బంగ్లాదగిరినుంచి ఉయ్యాలవంకకొత్తపల్లె మొదలుమాతలపల్లెల రోడ్లు కాలినడకకుకూడా పనికిరావు.

పులివెందుల సమితిలో చేర్చిన రోడ్లు మరమ్మతుకు నిధులు బడ్జెట్లో రాలేదంటున్నారు. కడపుపనుల కొరకైనా ఈ రోడ్లను బాగుచేయాలని అబ్బకపల్లె పంచాయితీ గ్రామాధికారి శ్రీ ఎ. సి. గంగన్న అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కరువుబత్తెం బకాయి చెల్లించాలని గ్రామ సేవకుల అభ్యర్థన

అనంతపురం, అక్టోబరు 19:

అనంతపురంజిల్లా గ్రామసేవకులు ఆంధ్రప్రదేశ్ గ్రామసేవ సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. అబులేసు అధ్యక్షతన ఇటీవల 10వ సమావేశమై కరువు బత్తెం పెంచి నందుకు 6,342మంది గ్రామసేవకుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు.

1984 మేనెలలో రాష్ట్రప్రభుత్వోద్యోగులకు పెంచిన మూడువిడతల కరువు బత్తెం గ్రామసేవకులకు వర్తింపజేయకపోవడంవల్ల, దానిని వర్తింపజేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ తీర్మానించారు.

తొలుత జిల్లాకాలఅధ్యక్షులు శ్రీ తలారి లింగన్న ఉపాధ్యక్షులు శ్రీ టి. లింగన్న. జిల్లాకార్యవర్గసభ్యులు శ్రీ తలారి తిరప్ప ప్రసంగిస్తూ. టి. వి. ద్వారా అందిన ఇన్నపని, వాటిని చెల్లించాలని, కుటుంబనియంత్రణ పథకాలు త్వరలో మంజూరుచేయాలని, గిరిజనులకు కొందరికి గ్రాట్యుటీని త్వరలో చెల్లించాలని కోరారు. శ్రీ వెంకటరమణ వందనసమర్పణ చేశారు. (పి)

లాప్రోస్కోపిక్ శిబిరం ఏర్పాటు

చేరుకొండ, అక్టోబరు 10:

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఒక రోజు నిర్వహించిన లాప్రోస్కోపిక్ కటుంబ నియంత్రణ శిబిరంలో 64 మంది స్త్రీలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసినట్లు నేదరకొండి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి డా. రాధాకృష్ణమూర్తి తెలిపారు.

ఒకే రోజున ఇన్ని లాప్రోస్కోపిక్ కటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం రికార్డు అని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి లేడీ డాక్టర్ విజయలక్ష్మి ఈ అవకాశాన్ని చేసినట్లు తెల్పారు. ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి ఈ శిబిరం నిర్వహించి తమ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు డాక్టర్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. (కం)

కోనాపూర్ ప్రగతి యూత్‌క్లబ్ ఎన్నికలు

కల్వకుర్తి, అక్టోబరు 10:

కోనాపూర్ ప్రగతి యూత్ క్లబ్ ఎన్నికలు శ్రీ ఎం. ముకుంద్ మోహన్ అధ్యక్షతన జరిగాయి.

శ్రీ మాలిక్యారెడ్డి అధ్యక్షులు, శ్రీ వి. వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ సత్యారెడ్డి, కోశాధికారి శ్రీ నాగయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఎం. మురళీమోహన్, ఎం. వెంకటస్వామి, టి. మల్లారెడ్డి.

ప్రకాశం సంస్థ అధ్వర్యంలో సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19:

ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఈ నెల 27వ తేదీ హైదరాబాదులో మేధావులతో "జాతీయ సమైక్యత"పై ఒక సదస్సును నిర్వహిస్తోంది.

ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రారంభిస్తారు. కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రధాన ఉపన్యాసం ఇస్తారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ అధ్యక్షులు శ్రీ ఎ. గంగాధరరావు అధ్యక్షతవహిస్తారు.

మంత్రివర్గ సమావేశం

ఈనెల 31వ తేదీ 10గంటలకు సచివాలయం కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశం జరుగుతుంది.

"యం.జి.ఆర్. అస్వస్థత క్షేమకరమైనది"

మద్రాసు, అక్టోబరు 19:

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్‌కు వచ్చిన అస్వస్థత క్షేమకరమైనదనీ అయితే సరియైన అవకాశాలు అవసరమున్నాయనీ అతను పరీక్షించిన అమెరికన్ వైద్య నిపుణుల బృందం నాయకుడు డా. ఎరిక్ ఫ్రెడ్‌మన్ విలేకరులకు చెప్పారు.

స్థానిక వైద్యులు శ్రీ యం. జి. రామచంద్రన్‌కు అందిస్తున్న చికిత్స వారి పాత్రత్వాన్ని డా. ఫ్రెడ్‌మన్ ప్రశంసించారు.

యం. జి. ఆర్. ను పరీక్షించడానికి వచ్చిన నలుగురున్న అమెరికన్ వైద్య బృందంలో ముగ్గురు స్వదేశం తిరిగి వెళ్ళారు. ఒకవ్యక్తి భారత రాజధాని అయిన న్యూఢిల్లీలో బందువులను చూడటానికి వెళ్ళారు.

ఇదిలా వుండగా యం. జి. ఆర్ ఆరోగ్యం దుర్బలంగా వున్నదనీ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ హెచ్. వి. హాండే చెప్పారు.

డా॥ కృష్ణమూర్తి అభినందన

సికింద్రాబాద్, అక్టోబరు 10:

రంగారెడ్డిజిల్లా కంధోన్మండలం కిమ్మాక వర్గంనుంచి లోకసభకు ఎన్నికయిన డాక్టర్ పి. వి. కృష్ణమూర్తి సహకారంతో ఇటీవల అభినందించడమైనది. పుష్పగుచ్ఛాలతో హరిజన గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజయ్య సంఘసభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు.

యువహరిజన నాయకుడు డాక్టర్ కృష్ణమూర్తి హరిజన, గిరిజనులకు న్యాయం కలిగిస్తారని విశ్వసిస్తున్నామని వారన్నారు.

డబ్బు మంజూరై ఏళ్లుగడచినా బలహీన వరాల ఇళ్లపునాదులు పడని దుస్థితి

రాయదుర్గం, అక్టోబరు 19:

రాయదుర్గం పట్టణంలోని సర్వే నెంబరు 251లో 67 మంది బలహీన వరాల వారికి ఇండ్ల స్థలం పట్టాలు ప్రభుత్వం ఉచితముగా ఇచ్చింది. అ. నివేశన స్థలంలో గృహాలు నిర్మించడానికి లేఅవుటు కూడా అయింది. 87 మంది లబ్ధిదారులు పేషుకాపిటలు ఒక్కొక్కరికి రూ. 865.లు చొప్పున ప్రాథమిక రూపంలో అనంతపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజరు చెల్లించి సంవత్సరమైంది.

అయినా, రూ. 9000—లు అంచనాలతో బలహీన వర్గాల వారికి గృహాలు నిర్మించడం ప్రారంభం కాలేదని రాయదుర్గం పురపాలక సంఘం ప్రతిపక్ష కౌన్సిలర్లు నాయకుడు శ్రీ బండిపులి శంకన్న ఇటీవల పేరుకొండలో జరిగిన బహిరంగ సమావేశంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావుకు ఒక విజ్ఞప్తి సమర్పించారు.

ప్రభుత్వం సర్వే నెంబరు 251లో పెనుకబడిన తరగతుల వారికి గృహాలు నిర్మించడానికి తగినన్ని నిధులు మంజూరు చేయాలని భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామారావుకు ఇచ్చిన వినతిపత్రంలో అయన కోరారు. (కం)

వైద్య శాస్త్రీయ సంస్థలో పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం

హైదరాబాద్, అక్టోబరు 19:

వైద్య శాస్త్రీయ సంస్థ భవనాల నిర్మాణానికి కొన్ని పరికరాల కొనుగోలుకు గాను రాష్ట్రప్రభుత్వం రూ. 1,00,24000 సహాయక గ్రాంటుగా మంజూరు చేసింది. ఇందులో కార్డియాలజీ, కార్డియో థొరాసిక్ సాధనాలు తదితర వైద్య పరికరాల కొనుగోలు నిమిత్తం రూ. 35 లక్షలు, న్యూరోసర్జరీ విభాగం నిర్మాణానికి రూ. 25 లక్షలు. ఈ సంస్థ మరోమూడు అంతస్తులు నిర్మించుకునేందుకు రూ. 10 లక్షలు ఇవ్వడానికి తగినన్ని నిధులు మంజూరు చేయాలని భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామారావుకు ఇచ్చిన వినతిపత్రంలో అయన కోరారు. (కం)

Bidhuna

A unique concept in coordinated sets of bedsheets topsheets & pillow covers
AVAILABLE AT
BULCHAND ENTERPRISES
Abid Road Hyderabad
Phone: 36233
AND
S.U. BULCHAND & CO.
124 M.G. ROAD
SECUNDERABAD
PHONE : 76386
WE ARE OPEN TOMORROW

హైదరాబాద్ బజార్
ఫోన్: 45229
శ్రీ వెంకట రెడ్డి
సభ్యమైన నేతి మిఠాయిలు
బేగంపేట్ మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, హైదరాబాదు.
B.A.P.

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైదరాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - ఫలితం ఎక్కువ.

అధునికమైన డిజైన్లలో గల గ్రీటింగ్ కార్డులను దర్శించండి & హోల్‌సేల్ రేట్లమైపికపేసుకోండి.
పి. వెంకటస్వామి & సన్స్
డీలర్స్ & పేపర్ మర్చంట్స్
అబిడ్‌రోడ్, హైదరాబాదు.
ఫోన్ 34564

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి
వేలం ప్రకటన
రాష్ట్రపరిధిలో బంగారుపులిబజారు 29—10—84నుండి 2—11—84వరకు ప్రతిరోజు ఉదయం 10 గం. మొదలు టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, తిరుమల రోడ్, తిరుపతి—517501 నందు బహిరంగ వేలంలో విక్రయించుటకు ఉన్నవి. అమ్మదగువారు గంధాలు, వేలం కుందురుగానే అందరికీ, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేలం మొదలగునదు.
వేలంలో పాల్గొనే వారందరూ రూ. 20000/—(రూపాయి వేలరూపాయలు మాత్రం)డబ్బాలు ప్రభుత్వ లేదా పేలర్లకు ద్వారా టి.టి.డి. అడ్మినిస్ట్రేటివ్‌బిల్డింగ్ తిరుపతి లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రా బ్యాంకు బ్రాంచీలో డిపాజిట్ చేసి, టి.టి.డి. స్థానములు, తిరుపతివారి పేర్న చెల్లించవలెను. చెక్కులు లేదా మనీ ఆర్డరు అంగీకరించబడవు.
అమ్మదగువారు పూర్తి పూర్తిగా సౌకర్యమైన రాత్రులో విక్రయించబడును. కొన్ని పాడుదారులు పాట మొత్తంలో 50% కు పైగా చెల్లించుటకే చెల్లించుకొనును. మీరు మొత్తము వేలం లేదు మరి ఏమి రోజులోపల చెల్లించి లాభము జరిగితే తీసుకోగలరు. చివరి రోజులు మొత్తం బహిరంగపరచబడును కొనుగోలుదారులు వాయిదా, పద్ధతి పై వేలం నిర్వహించబడును.
ఇతర వివరములకు స్పెషల్ ఆఫీసర్, సర్వ స్థానములు, టి.టి.డి. వారిని టి.టి.డి. దేవస్థానములు, తిరుపతి తిరుమలలోనుగల కార్యాలయాలలో సంప్రదించవచ్చును.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అధిక ఆదాచేయండి!
మీ ఖేతాన్ దీపావళి ముందే కొనండి
KAN ADS 1062

రూపాచంద్ ఓమ్‌ప్రకాష్, ఢిల్లీ-251, ఫోన్: 28/89
శ్రీ సరోజిని గ్యాస్ ఏజెన్సీస్, కొత్తపేట-206.
గుప్తా & కంపెనీ, నిజాంపేట్-1, ఫోన్: 1285/1465
కాస్మో ట్రేడర్స్, ప్రకాశం బజారు, సికింద్రాబాద్-1

ముగింపు ముగింపు ముగింపు
గుప్తాస్
ఆఖరి 2 రోజులు
తప్పకండి!! తప్పించుకోండి!!!
21-10-1984 నుండి ముగింపు అమ్మకం
ముగింపు అవకాశం: 50% వరకు తగ్గింపు
ఎక్కడైనా కొనుగోలు చేసేముందు ఒకసారి దర్శించండి - పోల్చి చూడండి

ప్రింటెడ్ పిల్లో కవర్స్
• ప్రింటెడ్ పిల్లో కవర్స్ 1-75
• న్యూ స్టేట్ మిల్స్ పిల్లో కవర్ 3-50
• సూపర్ ఫైన్ పిల్లో కవర్ 5-00
• ఓన్‌లుక్ స్టైల్ పిల్లో కవర్ 7-00
స్క్వేర్ యార్డు చీర 13/-
ప్రింటెడ్ బెడ్ షీట్స్
• ఫ్లానల్ చేతి బ్లాంకెట్ 6-00
• ప్రింటెడ్ బెడ్ షీట్ 11-95
• బాంబే మిల్స్ బెడ్ షీట్ 16-00
• బాంబే డైయింగ్ బెడ్ షీట్ 26-00
ప్రింటెడ్ టెర్రీ నాయిర్ (3) కోరలు రూ. 105/- మాత్రమే

టి.టి.ఎఫ్ టెక్సుటైడ్ షర్టింగ్
స్పన్ పాలియస్టర్ షర్టింగ్
పాలీఅనాలిక్ ట్రస్ మెటీరియల్
విక్టోరియా టెరికాట్ షర్టింగ్
రూ. 30/- నుండి 45/- మీటరుకు
డిజర్కు చీర 28/-
గ్వాలియర్ టెరిక్ ప్లాంట్ పీస్
టెర్లాన్ × టెర్లాన్ ప్లాంట్ పీస్
సుఫాన్ టెక్స్ ప్లాంట్ పీస్
గాబర్డిన్ పాలీ ప్లాంట్ పీస్
రూ. 100/- నుండి 140/- బుక్కు పీసుకు
రూ. 58 మాత్రమే
ప్రతి మీటరు మీద ఆకర్షణీయమైన బహుమతి రూ. 22/- మాత్రమే

ఆర్‌కే ఫ్యాన్సీ షర్టింగ్
స్వీడ్ పాలియస్టర్ షర్టింగ్
ఇంజనీరింగ్ షర్టింగ్
చైనా సిల్క్ షర్టింగ్
రూ. 4రి/- నుండి 60/- (మీటరుకు)
చైనా సిల్క్ చీర 75/-
చైనా ప్రింట్ అమెరికన్ చీర
టెర్యూ పాలియస్టర్ ప్రింట్ చీర
బిగ్స్ ఆర్గంజా చెక్స్ చీర
సూపర్ టెరిక్ ప్రింటెడ్ చీర
రూ. 100/- నుండి 150/- (బుక్కు పీసుకు)
రూ. 60 మాత్రమే
సిల్క్ ప్రింట్ చీర రూ. 8/- మాత్రమే

• బిల్డర్స్ జీన్స్ ప్యాంట్ 35/-
• జెంట్స్ ఫైన్ షర్ట్ 16/-
• లేడీస్ డ్యాక్రాన్ స్కైటి 14/-
• 100% స్పన్ డ్యాక్రాన్ టి షర్ట్ 45/-
జీన్స్ ప్యాంట్ 22/-
పాలికాడ్ రాయ్ జీన్స్ ప్యాంట్
అమృత్‌సర్ మ్యాటీ జీన్స్ ప్యాంట్
మధురై డెనియం జీన్స్ ప్యాంట్
క్యాన్ వాస్ జీన్స్ ప్యాంట్
రూ. 42 మాత్రమే
ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ షోర్ట్స్ ఫుల్ సర్జ్ రూ. 5/- ప్రతి సైజుకు 2 పీసులు మాత్రమే

గుప్తాస్
పెహాటిల్ అశోకా లో
రవీంద్రభారతి పక్క, లక్డీకాపూల్, హైదరాబాద్
రేపు ఆదివారం మేము తెరిచే వుంటాము

కాలభైరవుని స్నేహంపల్లె పుష్కరం పాటు మూగబోయిన బాలుడు

నరసరావుపేట, అక్టోబరు 18: కుక్కలను ఎంతో ఆప్యాయతతో పెంచుతుంటాం. కాని కన్న బిడ్డలు మనకు సంక్రమించే వరకు ఎంత హాని చేస్తాయో గమనించం.

స్థానిక ప్రకాశంనగర్‌లో వున్న పి. వెంకట్రావు అనే బాలుడు తన ఎనిమిదవ ఏట కుక్కతో ఆడుకుంటూ పుండిన "పైడబేడ్ డాగ్స్" అనే జబ్బు కుక్కలు సంక్రమించి పూర్తిగా కోలుకున్నాడు. 1972లో హైదరాబాదులో జరిగినదాన్ని కలుగుల పరిశీలనలు జరిగింది.

జ్వరమేగాక బాగా పూర్తిగా సోలుతుంది. నాలి పీల్చుకునేటప్పుడు గూడ ఇబ్బందిగా, గొంతులో ఉండ్రాయి వేసేలు. క్రమంగా ఉన్నాయి పై భాగం మూసుకుపోయేంతో పూర్తి పీల్చుకోవడం, నిస్సత్తువ అయింది.

క్రమంగా 20వ సంవత్సరం. మూడవ వ్యక్తులకు వస్తాయి. దీనిలో చేయడం కండలూ గడ్డలూ వస్తాయి. ఇవన్నీ ఎక్కువగా కనుబొమ్మల, పెదవుల మీద ఏర్పడుతుంది. ఎక్కువగా ఎముకలు పెరుగుత

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షినామ సం. ఆశ్వయుజ బ. దశమి : శనివారం

1984 వ సం. అక్టోబర్ 20: శనివారం, బ. దశమి: వ. 10.24, మఘ : రా. 2.55, వర్జ్యం: వ. 3.52 మొదలు 5.20 వరకు.

1984వ సం. అక్టోబరు 21 : ఆదివారం, బ. ఏకాదశి : ఉ. 7.37, ద్వాదశి : రా. 4.24, పూర్వ: రా. 12.31 వర్జ్యం: వ. 10.7 మొదలు 11.33 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి సరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ రక్తాక్షినామ సం. ఆశ్వయుజ బ. దశమి : శనివారం

అధ్యక్షపాలన వ్యవస్థ వల్ల వికేంద్రీకరణ

భారత దేశములో క్రొత్త తరహా ప్రజాస్వామ్యమైన అధ్యక్ష పాలన తరహా ప్రవేశపెట్టుట మంచిదా కాదా! అనే విషయముపై తర్క జరుగుట నేటి పరిస్థితులలో ఎంతైనా అవసరము.

మన ప్రతిపక్ష నాయకులు దీనిని వ్యతిరేకించ వలసినది అని ప్రజలకు బోధిస్తున్నారు గాని. అందుకు కారణాలు చెప్పడంలేదు. ప్రతిపక్ష నాయకులకు ప్రజల్లో విశ్వాసము లేకపోవుటయే ఈ వ్యతిరేకతకు కారణమనుకోవాలి. ఈ తర్కలో మన పత్రికలు కూడా ముందుకు రావాలి.

పార్లమెంటరీ విధానము అంటే ప్రజలు ద్వారా నేరుగా ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులచే దేశాన్ని పాలించు నాయకుడిని ఎన్నుకొనుట అని చెప్ప వచ్చును.

అధ్యక్షపాలనా విధానము అంటే ప్రజలు తమకు నచ్చిన వ్యక్తిని నేరుగా దేశాన్ని పాలించు నాయకుడుగా ఎన్నుకొనుట అని చెప్పవచ్చును.

పార్లమెంటు విధానములో శాసన నిర్మాణము చేయువారే కార్య నిర్వహణ విధానముపై అజమాయిషీ ద్వారా వారే ఆ శాసనములను అమలు పరచుచుందురు ఇట్లు శాసనమును, దానిని అమలు పరచువారు ఒక్కరే అయినపుడు ఎంతో ప్రాముఖ్యత యున్న విధాన నిర్ణయాలు సక్రమమైన మార్గములో జరుగవనే చెప్పాలి. ఉదా :— [నాసా, (ప్రజాస్వాతి రేక) వర్గం]

అధ్యక్ష పాలనలో శాసనము చేయువారు వేరు దానిని అమలు పరచు కార్యనిర్వాహక వ్యవస్థ వేరు. వీటిపై అజమాయిషీ చేయు విభాగము అయిన న్యాయవ్యవస్థ వేరు. ఇట్లు మూడు విభాగాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు అజమాయిషీ ద్వారా ప్రాముఖ్యమైన విధాన నిర్ణయాలు సక్రమముగా అమలు జరుగుటకు ఎంతో అవకాశము యున్నది. పార్లమెంటరీ పద్ధతిలో అత్యధిక మెజారిటీతో వున్న పార్టీ నిరంకుశ నిర్ణయాలు అమలుకు అవకాశము యున్నది, దీనిపై అజమాయిషీ పార్లమెంటుది అవ్వటము వల్లన మెజారిటి పార్టీ మొక్క నిరంకుశ నిర్ణయాలు జరిగినా వాటిపై ఉమర్శించే హక్కు ఏ న్యాయస్థానమునకు లేదని చెప్పాలి. మరి అధ్యక్ష తరహా పాలనలో శాసనము చేయు దేశ అధ్యక్షుడు నిరంకుశముగా ప్రవర్తించినా దానిపై న్యాయవ్యవస్థ లోని ఏ న్యాయస్థానమైనా ఆరికట్టుటకు, అమలు జరుగ నీయకుండా చేయు అధికారములు ఈ న్యాయ వ్యవస్థకు వుండుట వలన ప్రజా వ్యతిరేక నిర్ణయాలు జరుగవనే చెప్పాలి. అంటే అధ్యక్ష తరహా పరిపాలనలో దేశ అధ్యక్షుడు కూడా న్యాయమునకు తలవంచ వలసినదే. (దీనికి ఉదాహరణగా, అమెరికా అధ్యక్షుడు అయిన నిక్సన్ కేసు విషయము తీసుకొనవచ్చును)

పార్లమెంటరీ విధానములో ఏ మాత్రము పరిపాలనా అనుభవము గాని, విషయ జ్ఞానము లేనివారు గాని, ప్రజాస్వామ్యముపై సదాభిప్రాయము లేనివారు గాని, ఎన్నిక అవుటకు అవకాశము యున్నది.

అధ్యక్ష తరహా విధానములో మాత్రము ఇటువంటి అవకాశము లేదనే చెప్పాలి. దేశాధ్యక్షుడు వివిధ రంగాలలో నిపుణులు అయిన సేవాపులుద్వారా పరిపాలనము సాగించుట వలన దేశాభివృద్ధి చెందుటకు అవకాశముయున్నది. అది కూడా న్యాయమునకు లోబడి యుండవలసిందే.

రాజ్యాంగమును పార్లమెంటరీ విధానములో మెజారిటియున్న రాజకీయ పార్టీ మనకు నచ్చిన విధముగా మార్చుకొనుటకు అవకాశము యుండుట వలన రాజ్యాంగమునకు భద్రత లేదనే చెప్పాలి.

అధ్యక్ష తరహా పాలనలో రాజ్యాంగమును మార్చుటకు దేశాధ్యక్షుడికి అధికారము లేదనే చెప్పాలి. ఒక వేళ రాజ్యాంగమును మార్చవలసి వస్తే అందుకు ఆ దేశములోని అత్యధిక మెజారిటి ద్వారా రాష్ట్రములు బలపరిచితేనే జరుగుటకు అవకాశము యున్నది.

పార్లమెంటరీ విధానములో సామాన్య మానవునికి జరుగవలసిన న్యాయము సక్రమముగా జరుగదనే చెప్పాలి. దీనికి కారణము అత్యున్నతమైన న్యాయ స్థాన న్యాయమూర్తులకు ఉద్యోగ భద్రత రక్షణ లేదనే చెప్పాలి. (దీనికి కారణము పార్లమెంటులోని సభ్యులు 2/3 వంతు మెజారిటితో న్యాయమూర్తులను తొలగించు అధికారము పార్లమెంటుకు యుండుట వలన) దీనికి ఉదా: ఇందిరాగాంధిపై అలహాబాద్ కోర్టు తీర్పు.

అధ్యక్ష తరహా పాలనలో సామాన్య మానవునికి జరుగవలసిన న్యాయము సక్రమముగా జరుగుటకు అవకాశముయున్నది. దీనికి కారణము అత్యున్నతమైన న్యాయస్థాన న్యాయమూర్తులకు ఉద్యోగ భద్రత, రక్షణ యుండుట వలన ఎటువంటి వత్తిడులకు లొంగకుండా సక్రమమైన న్యాయమైన తీర్పు ఇవ్వటకు అవకాశము యుండును. ఉదా: నిక్సన్ పై కేసు తీర్పు.

పార్లమెంటరీ విధానములో కేంద్రానికే ఎక్కువ అధికారాలు ఇవ్వబడియున్నవి. రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి అంటే ఆ రాష్ట్రాలు ఏర్పడిన తప్పక కేంద్రాన్ని బలపరచవలసి లేని యెడల రాష్ట్రాల అభివృద్ధి కుంటుబడుటకు అవకాశము యున్నది. దీనితో ప్రాంతీయ తత్వము, వర్గ విభేదములు వచ్చి దేశ ఆయుక్యతకు భంగము కల్గు పరిస్థితులు కలుగుటకు అవకాశము యున్నది.

అధ్యక్ష పాలనలో రాష్ట్రములకు స్వయం ప్రతిపత్తి యుండుట వలన ఏ రాష్ట్రమునకు ఆ రాష్ట్రం అభివృద్ధి చేసుకొనుటకు వీలువున్నది.

అంటే పార్లమెంటరీ విధానములో అధికారాలు అన్నియు కేంద్రము యొక్క ఆదీనములో యుండును.

అధ్యక్ష తరహా పాలనలో అధికారాలు వివిధ వ్యవస్థల మధ్య వంచిబడి అయి ఒకే చోట కేంద్రీకరింపబడకుండా వివిధ స్థాయిల్లో వికేంద్రీకరణ చెందియుండును. దీని ద్వారా ఒకే వ్యక్తి పాలన, కుటుంబ పాలన, నిరంకుశ పాలనలు అమలు కాకుండా యుండును.

పార్లమెంటరీ విధానములో ప్రజల డబ్బును ఈ విధానము అమలు చేయుటకే ఎక్కువ కర్చు అగును.

అధ్యక్ష పాలనలో ప్రజల డబ్బు చాలా తక్కువ ఖర్చు ద్వారా అమలు చేయుటకు వీలు వుండును. ఎన్నికల ఖర్చు కూడా తగ్గుతుంది.

ఏ విధముగా తీసుకొని చూచినా కూడా పార్లమెంటరీ విధానము కన్న అధ్యక్ష తరహా పాలన (అమెరికా అధ్యక్ష తరహా పాలన) చాలా మంచిదని చెప్పక తప్పదు.

— జి. జె. కృపానిధి

యుద్ధకాండ
యామిజాల పద్మనాభస్వామి

88 వ సర్గ

అకృత్వా కర్తవ్యే కర్మ కిమిదమిహ రాక్షస ;
కురు తత్కర్మయే నాహం శ్రద్దధ్యాం తవ కత్థనమ్ 28
చేసి చూపించనా నా శక్తిసామర్థ్యాలు. అదేదో చేస్తానని
లెదిరింపుగా అన్న పనేదో చెయ్యక ఎందుకీ ప్రేలాపన ; ఎందుకూ
పొగడ్త ; చెప్పనది చేసి చూపితే నీ పొగడ్తను విశ్వసిస్తాను.
అనుక్త్వా పరుషం వాక్యం కించిదస్య నవక్షిపన్
అవిక్షిప్తేన సవిక్ష్యామిష్వం పశ్య పురుషాధమ ; 29
పరుషంగా ఒక్క మాటాడక, కించిత్తైనా ఆక్షేపించక, పొగడ్తకి
పోక నిన్ను హతమారుస్తాను చూడరా పురుషాధమా ;
ఇత్యుక్త్వా వంచితారాచా నా కర్ణా పూరితాన్ శితాన్
విజఘాన మహావేగా ల్లక్ష్మణో రాక్షసోరసి 30
అలా అని లక్ష్మణుడు అయిదు బాణాలను ఆ కర్ణాంతం అకర్షించి
మహావేగముతో ఆ రాక్షసుని వక్షం లక్ష్యముగా ప్రయోగించాడు.
సుపత్రవాజితా బాణా జ్వలితా ఇవ పన్నగా ;
వైద్యుతోర స్వదాసంత సవితారశ్మయో యథా 31
ఇటూ అటూ రెక్కలుగల ఆ బాణాలు మండుతూన్న విషాగ్ని
జ్వాలలను వెలిగ్రక్కుతూన్న) పైదుపాములాగా మహావేగంగా
దూసుకుపోయి ఇంద్రజిత్తు వక్షముపై నాటి సూర్యకిరణాల్లాగా
వెలగ నారంభించాయి.
సశరై రాహతస్తేన సరోషో రావణాత్మజః
సప్రయత్నైస్త్రిభిర్బాణైః ప్రతివివ్యాధ లక్ష్మణమ్ 32
లక్ష్మణుడు ప్రయోగించిన నిశిత బాణాలచే నొచ్చి కోపముతో
రెచ్చి రావణ కుమారుడు వాటికి ప్రతిగా చెప్పవలసిన మూడు
బాణాలతో లక్ష్మణుణ్ణి నొప్పించాడు.

(సశేషం)

సరైన మార్గం

ఆర్యా, ఇటీవల అనావృష్టిప్రాంతాలలో రైతులనుంచి ఋణాలు వసూలు చేయడాన్ని వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాని రైతు పండించిన ధాన్యానికి మాత్రం సరైన గిట్టుబాటుధర లభించడములేదు. అందులోను అనావృష్టి ఏర్పడిన ఈ సంవత్సరంలో ఖరీఫ్ ధాన్యం క్వింటాలుకు వందరూపాయలు మించి కొనడంలేదు సన్నకారు చిన్నకారు రైతులు ఈ విషయంలో మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నారు.

అనావృష్టి వలన కలిగిన పంట నష్టానికి కోడవండిన ధాన్యానికి సరైన ధర లేకపోవడం రైతుకు గోరుచుట్టు మీద రోకలిపోటులా పరిణమించింది. భారత ఆహార సంస్థ కొనుగోలు కేంద్రాలు ప్రతిపిరియాలోను ఏర్పాటు చేసి రైతు పండించిన ధాన్యానికి సరైన ధరలభించేటట్టుచూస్తే ఋణాల బకాయిలను చెల్లించడము రైతులకు ఎమంత కష్టం కాదు. అలాచేస్తే ప్రభుత్వానికి ఋణాల బకాయిలు వసూలు అయి ఆదాయంపెరిగి రైతు ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుంది.

అళ్ళ శ్రీనివాసరావు, దాడివారిపేట, గౌరపాలెం, అనకాపల్లి.

చీలికలు

ఆర్యా. తెలుగుదేశం పార్టీలో రెండు చీలికలు వచ్చాయి. అది ఎన్.టి.ఆర్ స్వార్థానికి, అసమర్థతకు గుర్తు.

నాదెండ్ల తెలుగుదేశం పార్టీ వాడే గదా! ఏమీ ఆయన ముఖ్యమంత్రి కాకూడదా?

నాటకాలు, సినిమాలే కాని పరిపాలనకు తగడన్న సత్యాన్ని చక్కగా ఋజువు పరచుకొన్న శ్రీ ఎన్.టి.ఆర్. రాజకీయ రంగంనుంచి నిష్క్రమిస్తే మంచిది.

డా.పి.ఆర్.కె.శర్మ, 1-9 880ఎ/1 విద్యాసగర్, హైదరాబాదు-500044.

తేనియ

శ్రీ రామారావు బాధ్యత

ఆర్యా, మెజారిటీ ఉన్నదని చెప్పుకున్న ముఖ్యమంత్రిని మెజారిటీ లేదని నిశ్చయించి గవర్నరు శ్రీ రామ్‌లాల్ పదవినుంచి తొలగిస్తే ప్రజాస్వామ్యం దెబ్బతిన్నదన్నారు. అయితే 50 వేల సీనియరు ఉద్యోగులను రుంటిపాటుతో పదవులనుంచి తొలగించి తిరిగి సర్వీసులోనికి తీసుకొనకపోతే ప్రజాస్వామ్యము భద్రముగా ఉన్నట్లా? ప్రజాస్వామ్యమును రక్షించుటకు కంకణము కట్టుకున్నామన్న కాంగ్రెసు (ఐ) యేతర ప్రతిపక్ష నాయకులు ఈ విషయంలో మౌనంవహించుట ఆశ్చర్యంగా వున్నది. శ్రీనాదెండ్ల భాస్కరరావు తిరిగి పెంచిన రిజైనుమెంటు వద్దు పరిమితిని శ్రీ యన్.టి రామారావు ఆమోదించినంతమాత్రాన శ్రీ ఎన్.భాస్కరరావు మొదటిలో సరియైన సలహా ఇవ్వనందు వలన ఇటువంటి పొరపాటు జరిగినదని చెప్పినంతమాత్రాన, శ్రీ యన్.టి.రామారావు బాధ్యత తీరిపోలేదు. ప్రతిపక్ష నాయకుల బాధ్యత తీరిపోలేదు. జరిగిన అన్యాయాన్ని, అక్రమాన్ని వెంటనే పరిష్కరించవలసిన బాధ్యత నేడు శ్రీ ఎన్. టి. రామారావుపై వున్నది. 60 సంవత్సరములు పూర్తికాకుండా సదవి నుంచి తొలగించినవారి సందర్భిని తిరిగి పదవిలో నియమించాలి. 58సం॥కాలములో వారు పోగొట్టుకున్నంతకాలము వారినితిరిగి సర్వీసులో కొనసాగించాలి. ఈలోగా మరణించినవారెవరైనావుంటే వారు సర్వీసులో వుండగనే మరణించినట్లు పరిగణించి వారి కుటుంబాలకు రాయితీలు చెల్లించాలి.

ఈ చర్యవల్ల న్యాయపరమైన సాంకేతిక పరమైన ఇబ్బందులు వుండవు. ప్రభుత్వ ఖజానాకు అదనపు భారముండదు. అయితేకొందరు స్వార్థపరులైన జూనియరు ఉద్యోగస్తులు ప్రమోషనులుత్వరగావస్తానో, రిపర్షన్సు వస్తాయనో కొంత బాధపడవచ్చు. నిజాయితీపరులైన ఉద్యోగస్తులు, ప్రజలు మాత్రం తప్పక ఈ చర్యను హర్షిస్తారు ఇది చరిత్రలో అపూర్వ మనిపించుకుంటుంది

కందుల లక్ష్మణరావు కార్యదర్శి తెలుగు అభ్యుదయ సేవాసంఘం, ఏలూరు.

ఆదాయ పరిమితిని పెంచండి

ఆర్యా షెడ్యూల్డు కులాల, తెగల విద్యార్థులే విద్యార్థులు సాంఘిక సంక్షేమశాఖవారిచ్చు స్కాలర్ షిప్పులు మరియు ఇతర రాయితీలు పొందవలె నంటె వారి యొక్క తల్లిదండ్రుల వార్షికాదాయము 12 వేల రూపాయలకు మించరాదు. కాని ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యములు చెల్లించుచున్నారు. అందు వలన చిన్నఉద్యోగుల వార్షికాదాయము కూడా 12వేల రూపాయలను మించుచున్నది. దీనివలన వారి పిల్లలు స్కాలర్ షిప్పులు పొందుటకు అనర్హులౌతున్నారు. స్కాలర్ షిప్పులమీద ఆధారపడి చదువుచున్న విద్యార్థులు కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో, వృత్తివిద్యా కళాశాలలో అనేక ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. విద్యావసర వస్తువుల ధరలుకూడా ఆకాశంనంటుతున్నాయి. ఈ వార్షికాదాయ పరిమితిని 12వేల మంది 13వేలకుగాని 18వేల రూపాయలకుగాని తక్షణమే పెంచుట అవసరము.

పి.హెచ్.సుసీల్‌కుమార్, 4-137, భారత్‌టాకీసువద్ద, నందిగామ.

ఎన్.టి.ఆర్. ధోరణి మారిందా ?

ఆర్యా, మన ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ పద్ధతి మార్చుకున్నట్లు తెలుస్తున్నది. ఇదివరకు కేంద్రమును దుయ్యబట్టేవారు. ఇప్పుడు కేంద్రముతో చేతులుకలిపినారు. ఎన్.టి.ఆర్. కేంద్రముతో చేతులు కలిపినమూలాన వెంటనే ఇందిరాగాంధి ఆంధ్రప్రదేశ్ పర్యటన జరిపినది. తరువాత తక్షణం సహాయంకోసం 40కోట్లు రూపాయలు మంజూరుచేసింది ఎన్.టి.ఆర్. రిటైర్ అయిన ఉద్యోగస్థులను మరల రిక్రూట్ చేసికుంటారని ప్రకటించారు. చాలా సంతోషం. తరువాత ఇంజనీరింగ్ కాలేజీలో 25శాతం డొనేషన్లు నిస్సిగ్గు తీసివేయడం ఏమి బాగలేదు. ఈ సారి ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రి అయిన తరువాత దృక్పథంలో చాలామార్పు వచ్చిందని చాలామంది మంత్రులు పేపర్లలో ప్రకటిస్తున్నారు.

కలిదిండి సర్వరాజు, శివారావుపేట, భీమవరం.

కంట్రోలురూము

ఆర్యా, దోర్నాల గ్రామము శ్రీశైలమునకు సమీపములో యున్నది. చాలా దూరప్రాంతములనుండి శ్రీశైలము వెళ్ళే ప్రయాణీకులు మరి ఏ యితర ప్రాంతములకు వెళ్ళే ప్రయాణీకులు దోర్నాలపచ్చి వెళ్ళవలసి యున్నది. సదరు గ్రామములో ఆర్.టి.సి బస్టాండుగాని, కంట్రోలు రూముగాని ఏమియులేదు. ఏ బస్సు ఎప్పుడు అగింది ప్రయాణీకులకు తెలియుటలేదు. బస్టాండు లేనందున బస్సులు ఒక నిర్ణీతమైనచోట ఆగుట లేదు. ప్రయాణీకులు చాలా యిబ్బందులు పడుచున్నారు.

కె. సుదర్శనాచార్యులు, న్యూస్ ఏజెంట్, పిడిద్నాల, (ప్రకాశం)

విశేషములు

20-10-84 శనివారం శక సం॥ 1906 - ఆశ్వయుజం-28

★ మేషం : వ్యవహార రీత్యా మేలు జరుగుతుంది. వ్యాపారంలో ప్రగతి ఏర్పడుతుంది, రాజకీయంగా అనుకూల దినం. పత్రికా ప్రకటనగావించేవారికి అనుకూల దినం.

★ వృషభం : సులభంగా ఒకానొక వ్యవహారం అనుకూలదాయకం కాగలదు. ప్రయాణ మూలంగా కూడా అనుకూలత గలదు. "సినీ" నిర్మాతలకు ఉత్తమ దినం.

★ మిథునం : పరిసరాలలో ప్రతిష్ఠ, ధనానుకూలం, విద్యా విషయంగా అభివృద్ధి. కుటుంబానందం ఉద్యోగ రీత్యా కించిత్తు అభివృద్ధి గలదనే వార్తా శ్రవణం గల దినం.

★ కర్కాటకం : కుటుంబంలోగాని, మిత్రుల మధ్యగాని మనస్తాపం కీడులాటలు రాకుండా చూచుకోవాలి. మతిమరపు వలన కొన్ని యిబ్బందులేర్పడతాయి, జాగ్రత్త.

★ సింహం : వ్యవహార రీత్యా, వ్యాపార రీత్యా సర్వానుకూలత చేకూరగల దినం. కళారంగాన అభివృద్ధి కొందరకు చెప్పదగిన అంశం.

★ కన్య : కుటుంబానందం, మిత్ర బంధువుల కలయిక, వ్యవహార రీత్యా అనుకూలం, ఆర్థిక లాభం చేకూరగల దినం.

★ తుల : ఆటపాటలలో, వేషధారణలో, నృత్య నాట్య అభినివేశం గలవారికి సదవకాశాలు లభ్యం కాగలవు. ఎంతో కొంతగా ఎదురుచూచే ఒకానొక విషయం సానుకూలం అయ్యే దినం.

★ వృశ్చికం : విద్యా వినయ సంపన్నులకు సదవకాశాలున్నాయి. ప్రభుత్వ మూలంగా అనుకూలత కూడా కొందరకు సిద్ధించగలదు.

★ ధనుస్సు : గ్రహించండి, 'ఆకాశవాణి, దూరదర్శని' లాంటి సంస్థలందు, చలనచిత్ర రంగమందు కొందరకు సదవకాశాలు లభ్యం కాగలవు.

★ మకరం : రాజకీయవాదులకు అనుకూల దినం. ప్రయాణ మూలక లాభం, లబ్ధి, కొందరకు అనుకూలం. నూతన వార్తా శ్రవణం చెప్పదగిన ముఖ్యాంశం.

★ కుంభం : గాయనీ గాయకులకు సదవకాశాలు లభ్యం కాగలవు. ఉద్యోగస్థులకైతే అప్రయత్నంగా మేలు చేకూరుట నిశ్చయం.

★ మీనం : మిత్రులతో లావాదేవీలలో, వ్యాపార రీత్యా క్రయ విక్రయాలలో, బంధువర్గంతో జరిపే శుభప్రస్తావనలందు ఎంత జాగరూకత వహిస్తే అంత మేలు. గ్రహించండి.

— విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

బ్యాంకు అధికారులకు పూజారి హితవు

అమలాపురం, అక్టోబరు 19: బలహీన వర్గాల సముద్ధరణకు బ్యాంకు అధికారులు, ప్రముఖోద్యోగులు కలసి కృషి చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ జనార్దన పూజారి విజ్ఞప్తి చేశారు.

వివిధ బ్యాంకుల ఆధ్వర్యంలో బలహీన వర్గాలకు జరుగుతున్న కార్యక్రమం సంగళ వారం నాడు ఇక్కడ జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ పూజారి ప్రసంగిస్తూ, దేశంలో 60446 పరిశ్రమలు: భాయిలా పడిన కారణంగా 3137 కోట్ల రూపాయల పెట్టుబడి స్తంభించి పోయిందని పేర్కొన్నారు.

పేరుకు 5 వేల రూపాయలు వరకు ఎటువంటి హామీ లేకుండాఋణాలు యివ్వాలన్నారు. బలహీన వర్గాల సంక్షేమ కార్యక్రమాల పట్ల అధికారులు ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరారు.

ప్రతి సమితిలో ఏటా 600 మంది పేదలను గుర్తించి, దారిద్ర్యం నుండి వారిని విముక్తం చేయడానికి కృషి చేయాలని శ్రీ పూజారి సూచించారు.

5462 పేద కుటుంబాలకు 3 కోట్ల 35 లక్షల రూపాయల విలువగల ఋణాలను మంత్రి పంపిణీ చేశారు.

నిధికు పార్లమెంటు సభ్యుడు, ఎపిసిసి (ఐ) కార్యదర్శి శ్రీ కనుమ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

బలహీన వర్గాలకు పంపిణీ చేసే వస్తువుల కనుగోలు వ్యవహారంలోఏవక్రతకలు జరుగుతున్నాయేమో దర్యాప్తు జరపాలని రాజ్యసభ సభ్యుడు శ్రీ కృష్ణమోహన్ విజ్ఞప్తి చేశారు.

ముమ్మిడివరం, తాళ్ళరేవు, రాజోలు, అమలాపురంలో సోమ, మంగళ వారాలలో జరిగిన కార్యక్రమాలలో బలహీన వర్గాలకు 11 కోట్ల 59 లక్షల రూపాయల విలువగల ఋణాలను మంత్రి పంపిణీ చేశారు.

ఆంధ్రా బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ అరవిందరెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరు శ్రీ కె.శ్రీనివాసరావు, సమితి అధ్యక్షుడు శ్రీ సిరంగు కుక్కు, బ్యూరరావు, డి.సి.సి.అధ్యక్షుడు శ్రీ బోళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు. మంత్రి శ్రీ పి. వి. రావులు, నూజీ శాసనసభ్యుడు శ్రీ కె. ప్రభాకరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. (కె)

చేబోలు వైజ్ఞానిక సంఘ సమావేశం

పిఠాపురం, అక్టోబరు 19 : ఇక్కడికి 9 మైళ్ళ దూరంలో గల చేబ్రోలు గ్రామములో 'పర్సానే గ్రామా ప్లాజా' అనేవిద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంఘ సమావేశం దేవరాజు గిరెడ్డి స్మారక ఆరోగ్య భవనంలో నిర్వహించబడింది. చేబ్రోలు గ్రామ సర్పంచ్ శ్రీ గాదె వెంకటప్పారెడ్డి సాంస్కృతిక సంఘం ప్రారంభించారు.

సంఘ అధ్యక్షులు శ్రీ వై. డి. ఎస్.. శర్మ 'ప్లాజా' ఆదర్శాలను వివరించారు.విద్యార్థులలో దున్న శక్తి సామర్థ్యాలను విద్యా, వైజ్ఞానిక రంగాలలో రాణించుటకు కృషి, చేయుటం ప్లాజా ముఖ్య ఉద్దేశ్యంఅనిచెప్పారు.

శ్రీయుతులు దేవి రాజకృష్ణమూర్తి రామకృష్ణ రాజు, జర్నలిస్టు శ్రీ బొడపాటి సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఎ. వి. వి. ప్రసాద రెడ్డి స్వాగతం చెప్పగా, కోశాధికారి శ్రీ పి. బి. వాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.(కె)

కీ. శే. చక్రపాణి రచించిన విజయవారి "పాపుకారు" చిత్రానికి అంకురార్పణతోపాటు సీతాల. సంగీతం సమకూర్చిన కీ.శే. సముద్రాల, కీ.శే. ఘంటసాలగార్లకు పుష్పగుచ్ఛాలిచ్చి 'విజయచిత్ర' వెలువరించిన "పాపుకారు" ఎల్. వి. ప్రసాద్‌కు విజయవారినేత శ్రీ బి. నాగిరెడ్డి కి అందజేస్తున్న గ్రామఫోన్ కంపెనీ అధినేత శ్రీ మంగళసూత్రి.

విజయనగరంజిల్లాలోలక్ష్యాన్నిమించి కుటుంబ నియంత్రణ అపరేషన్లు

విజయనగరం,అక్టోబరు19: జిల్లాలో సెప్టెంబరు మాసంలో1531 కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు చేసినట్లు విజయనగరంజిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. రత్నశేఖరరావు తెలియజేశారు. నెలకు 1441 శస్త్రచికిత్సలు చేయాలన్నలక్ష్యాన్ని అధిగమించినట్లు, సెప్టెంబరు చివరివరకు 66.50 శాతం లక్ష్యాన్ని సాధించినట్లుఆయన తెలిపారు. సెప్టెంబరు 30వ జరిగినజిల్లా సమావేశంలో కుటుంబసంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడం జరిగింది. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ప్రత్యేక కుటుంబసంక్షేమ శిబిరాలను అక్టోబరు,నవంబరు, డిసెంబరు మాసాలలో నిర్వహిస్తారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని అధికారులు తెలియజేశారు.

పొన్నూరు నిరుద్యోగులు లయన్స్ నూతన సభ్యులు

పొన్నూరు, అక్టోబరు 19 :పొన్నూరు లోటాక్సు క్లబ్‌వారు, రోటరీ సమాజ సేవా కేంద్రంలో మెదడువ్యాధినిరోధక హోమియో మందుపై మమూలు4 వేల మంది పిల్లలకు డి. పి. వి గోపాలదాసుసహకారంతో పంపిణీ చేశారు.

ఇదే రోజున పొన్నూరు, ముప్పినేని లిటిల్‌వారి సహకారంతో సుమారు 700 మంది పిల్లలకు కలరా వ్యాధి నిరోధక మాదిమందులను ఇచ్చారు.

డా. శ్రీ తంపాటి సీతారామయ్య రోటరాక్టు అధ్యక్షులు, శ్రీ తోట రామారావు, కార్యదర్శి శ్రీ వి. శ్రీహరి, కన్వీనరు శ్రీ కె. రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణమూర్తి ప్రభృతులు కార్యక్రమం నిర్వహణకు కృషి చేశారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించ నున్నామని శ్రీ తోట తెలిపారు. (కె)

లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో ఈత పోటీలలో రెండు స్వర్ణ పతకాలను, రెండు రజత పతకాలను సాధించిన పశ్చిమజర్మనీ ఈతగాడు మైకేల్ గ్రాస్ విమాన పైలట్ అవాలని కోరుకుంటున్నాడు. అతని వయసు ఇరవై సంవత్సరాలే. ఫ్రాంకుఫర్టు యూనివర్సిటీలో నేచురల్ సైన్స్ అధ్యయనం చేయాలని కోరుకుంటున్నాడు. ఆ తరువాత పశ్చిమజర్మనీ విమాన సంస్థ లుఫ్తాన్సాలో పైలట్‌గా శిక్షణ పొందాలని ఆయన ఉద్దేశ్యం. 200 మీ. బటర్‌ఫై ఈతల పోటీలో పోగొట్టుకున్న రికార్డును కూడా తిరిగి సాధించాలని ఆయన ప్రతిజ్ఞ చేశారు. (గ్లోబల్)

అనంతపురం జిల్లాలో సిండికేటు బ్యాంకు ప్రగతి

అనంతపురం జిల్లా పట్టణములో బ్రాంచి తాలూకాలలో 5 బ్రాంచీలు, గ్రామాలలో 19 బ్రాంచీలతో సిండికేటు బ్యాంకు పనిచేయుచున్నది. హెడ్ ఆఫీసు మణిపాల్. జిల్లాలో 21.28 కోట్లు, డిపాజిట్టు సేకరించి 15.59 కోట్ల వరకు ఋణాలిచ్చారు. వరపతి డిపాజిట్ల నిష్పత్తి 73.26 శాతము వ్యవసాయ ఋణములు నేరుగా 7.76 కోట్లు కాగా, పరోక్షంగా 35 లక్షలిచ్చారు. 20 మాత్రములు పథకం మేరకు 5.39 కోట్లు రూపాయలు బలహీనవర్గాల వారికి 5.04 కోట్లు, మొత్తం ప్రయోజనం 10.99 కోట్లు, కాగా గ్రామోదయ పథకం క్రింద 221 మందికి 33 లక్షలు, తక్కువ పెట్టుబడికి 2 లక్షలు యిచ్చారు. కోళ్లపారములకుగాను 60 మందికిరు.9,00,000, పాడివరిశ్రమకు 20 మందికి రు. 2,40,00 పట్టు పరిశ్రమాభివృద్ధికి 940 మందికి రు.1,48,000 చేనేతవారికి 138 మందికి రు.17,82000 యిచ్చారు. లీడ్ బ్యాంకుగా ఈ జిల్లాలో 1980 సం. నుండి 83 వరకు అలోకేషన్ రు.80.57 కోట్లకు, అచీవ్‌మెంటు రు.81.71 కోట్లు అయినదనున అచీవ్‌మెంటు శాతం 406 శాతం అయినది.

వీరిచే స్పాన్సర్ కాబడి అనంత గ్రామీణ బ్యాంకు జిల్లాలో 54 బ్రాంచీలతో పని చేయుచున్నది. వీటిద్వారా రు.4.65 కోట్లు డిపాజిట్లు సేకరించి, రు.8.20 కోట్ల ఋణాలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో యిచ్చారు. ముందుకు అభివృద్ధి కార్యక్రమములక్రింద మైక్రో ఇరిగేషన్ కోళ్ల పారములకు, సెరికల్చర్, బయోగ్యాస్ సోలార్‌హీటర్లు, సెరికల్చర్‌కు ఋణాలిచ్చుటకు నిశ్చయించారు. బలహీనవర్గాల అభివృద్ధికివారితో దోహదము చేస్తూ, ఎక్కువ సేవలను ఋణగ్రస్తులకు చేయనిశ్చయించుచున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 237 కలవు. మొత్తం పీరి బ్రాంచీలు 1308. 8 జిల్లాలు 5 కాగా మొత్తం 19 దేశంలో గలవు. గ్రామీణ బ్రాంచీలు ఆంధ్రలో 3 కాగా మొత్తం దేశంలో 7 గలవు. ఆంధ్రలో డిపాజిట్లు రు.294.64 కోట్లు కాగా, ఋణాలు రు.202 కోట్లు యిచ్చారు: మొత్తం బ్యాంకు డిపాజిట్లు 2553 కోట్లు కాగా, ఋణాలు 1800 కోట్లు యివ్వటం జరిగినది.

ఈబ్యాంకు 1972 నుండి 1980 వరకు 12 అవార్డులను పొందినది. 1000 రు.ల పైన 10000 లోపల గల అకౌంట్లు రు.9,42,000 ఉన్నవి.

త్వరలో జరుగనున్న బ్యాంకు స్వర్ణోత్సవ సందర్భంగా 3 కోట్ల రూపాయల డిపాజిట్లు సేకరించనున్నారు. జిల్లాలో లాకర్ కేంద్రాలన్నింటిలోను బ్రాంచీలు తెరచుటకు నిశ్చయించినవని ఎంటర్‌పల్ డివిజనల్ ఆఫీసు ప్రారంభోత్సవసందర్భమున అనంతపురం డివిజనల్ మేనేజరు శ్రీ యల్. బి. రెడ్డి తెలిపారు. ఈ డివిజనల్‌ఆఫీసు కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు లీడ్ బ్యాంకుగా వ్యవహరించునని, సిండికేటు బ్యాంకు అసిస్టెంటు జనరల్‌మేనేజరు శ్రీ కె. బెర్రయ్య తెలియజేసిరి.

—ఎన్. రామారావు

చింతలపూడి అటవీభూముల పంపిణీలో కుంభకోణం

ఏలూరు, అక్టోబరు 19 : ఇక్కడి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో తమ దృష్టికి తీసుకురాబడిన ఏలూరుపాడు అటవీ భూముల పంపిణీ అవకతవకల గురించి పొలవాగు కాలువపై వున్న రు. 50 వేల విలువ చేసే చెట్లను కాంట్రాక్టరు నరికించిన దాన్ని గురించి దర్యాప్తు జరిపించి, విచారణ చేయిస్తామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమజర్మీ దాస్ నేడు హామీ యిచ్చారు. ఈవిషయమై ప్రత్యేక దర్యాప్తుకు జాయింటు కలెక్టరు శ్రీ వై. చక్రధరరావుకు శ్రీ దాస్ అధికారమిచ్చారు. సర్వసభ్య సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మహాగణపతి రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. నిడజవోలు హరిజన సర్జీనమంచంవారికి పంపిణీ చేయబడిన పిలుచుట స్థలాన్ని రద్దు చేయవలసిందిగా సమావేశంలో సభ్యులు కోరారు. ఈ చర్చను పొంగూరి నారాయణ అధ్యక్షుడు, తాము కలెక్టరు వద్దే సమావేశంలో పూర్తి వివరాలు అందజేస్తామని ప్రకటించారు.

అక్రమచ్చు కార్డుల వారికి న్యాయం చేకూర్చే ఉద్దేశంతో పౌరసరఫరాల శాఖ మచ్చూరు లక్ష బోగస్ కార్డులను గుర్తించి రద్దు చేయుచున్నదని జాయింటు కలెక్టరు శ్రీ వై. చక్రధరరావు తెలియజేశారు. చింతలపూడి అటవీ భూముల పంపిణీ విషయం కోర్టులో వున్నదని ఏజంటరు ఆర్. ఇ. ఒ. శ్రీ కె. ఎ. రామచంద్ర పిళ్ళై తెలియజేశారు. కృష్ణరదేవరపంపింగ్ పథకం అభివృద్ధి చెందుతుందగా నోగేశ్వరపురం పంపింగ్ పథకం సక్రమంగా పనిచేయుటంలేదని కొవ్వూరు ఆర్. డి. ఒ. శ్రీ ఎ. ఎస్. వి ప్రసాదరావు అన్నారు.

జిల్లా పరిషత్ బి. డి. ఒ. శ్రీ బి. కోటేశ్వరరావు అనేక విషయాలను చర్చకు తీసుకువచ్చారు. నిడదవోలు పంచాయితీరాజు డివిజన్‌లోని దేవరపల్లి, ఎం. పోలవరం, బాదెపల్లి, పెరికిపాలెం, దోసపూడిలలో రు. 7 లక్షల ఖర్చు కాగల రక్షిత మంచినీటి సరఫరా పథకాలు సమావేశం ఆమోదించింది కోవెల్ల, పెద పుల్లేరులలో కూడా రు. 2 లక్షల ఖర్చు కాగల పథకాలు కూడా ఈ సమావేశం ఆమోదించింది. గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద పెనుమంట్ర పంచాయితీ సమితిలో రు. 6 లక్షలు ఖర్చుకాగల రక్షిత నీటి సరఫరా పథకాలకు, సమావేశం ఆమోదం తెలిపింది. పర్వాపురం పంచాయితీరాజు డివిజన్‌లోని 10 గ్రామాలలో రు. 50 లక్షల ఖర్చుకాగల పథకాలు కూడా సమావేశం ఆమోదించింది. 1983—84 సంవత్సరంలో వివిధ కార్యక్రమాల క్రింద జిల్లా పరిషత్ ఖర్చు చేసిన రు. 10.60 కోట్లకు సమావేశం ఆమోదించింది. జిల్లాపరిషత్ నిధుల నుండి జిల్లాలోని జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో పరుగుబడ్డలను నిర్మించుకోనేందుకు ఆమోదించవలసిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. బొండాడ డ్రైయిన్ నిర్మాణానికి రు. 1.55 లక్షలు ఎంచేందుకు జిల్లా పరిషత్ అంగీకరించింది.

మంచినీటి సమస్య పరిష్కారానికి ఇందువ రిజర్వాయర్ నిర్మించేందుకు ఆకీడిపు పంచాయతీ సమితి పంపిన రు. 8 లక్షల అంచనాలను కూడా సమావేశం ఆమోదించింది. 1వ స్టాండింగ్ కమిటీకి శాసన సుందరి సభ్యుడు శ్రీ ఇ. సోమరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు టి. ముసలయ్య, ఎ. బాపినీడు, వి.వి.ఆర్. సార్థసారథి, ఇ. సోమరాజు, కె. శివరామకృష్ణ, తుంబీ వరప్రసాద్ (ఎం.ఎల్.సి.)లు, శ్రీ కె. విద్యాధరరావు (ఎం.ఎల్.ఎ.), ఇండస్ట్రియల్ అప్రెంటిస్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ రామచంద్రరాజు, డ్వాక్రా సి.రంగారావు(ఎం.ఎల్.ఎ.)లు, శ్రీ పి.హెచ్. సుబ్బారావు (ఎం.పి.)లు కూడా చర్చలో పాల్గొన్నారు. (వి)

రు. 70 వేల విలువైన నగలపర్తకుని సంచి మాయం

మార్కాపురం అక్టోబరు 19: ఇక్కడి వెండి, బంగారు నగల వ్యాపారి శ్రీ గోళ సుబ్బారాయుడు ఈనెల 15 ఉదయంతన దుకాణం వంచలో ఒక చేతి సంచిని ఉంచి గది శుభ్రపరచుకొనే సమయంలో ఎవరో అపహరించి తప్పించారు.

ఆసంచిలో ఏడున్నరకిలోల వెండి, ఎం.కె.ఆర్. గుర్తుగల కత్తిపుట్టలు, 90 గ్రాముల బంగారు వస్తువులు, కొద్దిగా బంగారం, రు. 12 వేల నగదు ఉన్నవట. వీటి మొత్తం విలువ రు. 70 వేలని అంచనా.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. గోపాలరావు దర్యాప్తు చేస్తున్నారు. (క)

కేంద్ర సెన్సార్ సభ్యుడు శ్రీ సుబ్బరామిరెడ్డి సూచన

సినిమాకథకు అవసరమైన మేరకు శృంగారం

భాగ్యనగరంలోని మహేశ్వరి పరమేశ్వరి జంట థియేటర్లధినేతగా, రంగంలో, సాంస్కృతి చక్రవర్తిగా పేరొందిన, గత దశాబ్దం నుంచి విశాఖ ఉక్కు ప్రాజెక్టులో ప్రధానమైన కాంట్రాక్టరుగా ప్రజలలో సదాభిప్రాయంగా వాసికెక్కిన వ్యక్తి 43 వత్సరాల ప్రాయం గల శ్రీ రెడ్డి.

రాజకీయాలను దూరంగా నెట్టి వాణిజ్యరంతో పాటు సాంస్కృతి సేవలో పూర్తి కాలం గడిపే శ్రీ సుబ్బరామిరెడ్డి నాడు ప్రాంతీయ సెన్సార్ బోర్డు సభ్యులుగా, నేడు కేంద్రీయ సెన్సారుబోర్డు సభ్యునిగా నియమితులై సెన్సార్‌బోర్డు కార్యాలయాన్ని భాగ్యనగరానికి రప్పించడానికి కృషి చేస్తున్నారు.

హిందీ భాషలో త్వరలో చలన చిత్రాన్ని నిర్మించనున్న శ్రీ సుబ్బరామిరెడ్డికి సెన్సార్ బోర్డుపై కొన్ని నిర్దిష్టమైన భావాలున్నాయి.

సెన్సారింగ్‌లో పరు భాషా చిత్రాలకు అన్యాయం జరుగుతుందని శ్రీ రెడ్డి భావించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. నిర్మాతగా సెన్సార్ కత్తెరతో పలపాట్లు పడగా, ఇక సామాన్యమైన నిర్మాతల సంగతి చెప్పనవసరం లేదని అన్నారు. దక్షిణాదిభాషా చిత్రాలు అధికసంఖ్యలో నిర్మాణం జరుగుతున్నా ఉత్తరాది వారే అధికంగా సెన్సార్ బోర్డు సభ్యులుగా వుంటున్నారని, ఈ అధిక్యత తగ్గి చిత్ర నిర్మాణప్రాతిపదికపై, సెన్సార్ బోర్డు సభ్యులను నియమించిన నాడే అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన భావించారు.

మళయాళ చిత్రాలలో మోతాదు శృంగారం అంగీకరిస్తున్న సెన్సార్ ఇతర భాషా చిత్రాలలో ఇచ్ఛవచ్చిన రీతిలో తొలగింపులు చేస్తున్నారనే విషయాన్ని శ్రీ రెడ్డి ప్రస్తావిస్తూ, సెన్సారింగ్ ఆయా ప్రాంతాల సాంస్కృతి నాగరికతల ప్రాతిపదికపై జరుగుతుందని అన్నారు.

కట్టుబాట్లు విభిన్నంగా గల మళయాళ సంస్కృతి చిత్రాలు ఇతర భాషలలోకి అనువదించిన ఆ ప్రాంతీయులకు ఎబ్బెట్టుగా కనిపిస్తుందని, అందువలన ఒక సంస్కృతి గల భాషా చిత్రాలు విభిన్న సంస్కృతి గల పరభాషలోకి అనువదించినపుడు మరల సెన్సారింగ్ వుండాలని శ్రీ రెడ్డి అన్నారు.

శృంగారం, నేరాలతో గూడిన చిత్రాలతో సమాజంలో విశృంఖల ప్రవర్తన పెచ్చుమీరి పోతున్నదని అందువలన చిత్రాలలో శృంగార, నేరాల పన్నివేశాలను పూర్తిగా సెన్సార్ చేయాలని పలువురు చేసే వాదనలో పస లేదని ఆయన అన్నారు.

పెచ్చు పెరిగిన శృంగారం, నేర దృశ్యాలు వుండ గూడదు గాని చిత్రకథకు అవసరమైన మేరకు శృంగారం నేర దృశ్యాలు వుండడంలోతప్పేమిటని శ్రీ రెడ్డి ప్రశ్నించారు. ఉదాహరణకు ఒకచిత్రంలోమోహభంగదృశ్యాలు చూపిన దానిలోని చెడును యువజనులు, పసిపిల్లలు అర్థం చేసుకొనే అవకాశముంటుందని ఆయన భావించారు.

మనదేశ సర్వ సత్వాక సంపత్తికి భంగం కలగని విధంగా, రాజ్యాంగానికి వ్యతిరేకత లేని రీతిలో చిత్ర నిర్మాణం జరగాలని ఆయన అన్నారు.

విద్రోహశక్తులను రెచ్చించే సన్నివేశాలు మన చిత్రాలలో వుండరాదని, నిర్మాత దర్శకులు స్వవిషయం నిబంధనలకు రూపకల్పనచేసి మన సాంస్కృతి నాగరికతకు ప్రతీకగా చిత్రాలు నిర్మించాలని శ్రీ రెడ్డి భావించారు. మద్రాసు నుంచి హైదరాబాదుకు తెలుగు చిత్రపరిశ్రమ తరలింపుకు ఎన్ని ప్రయత్నాలు జరుగుతున్నా, ఆశించిన మేరకు ఫలితం కనిపించడంలేదని విన్నవాత్మక సూర్పు పటీనటులలో, సాంకేతిక నిపుణులలో కలగనిదే వారు పూర్తిగా భాగ్యనగరం చేరనిదే తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాదులో పూర్తిగా నెలకొనలేదని ఆయన అన్నారు.

శ్రీ రెడ్డి నంటి ఉన్నత భావాలు కలవారు, సెన్సార్ బోర్డులో పురింత ప్రాతినిధ్యం సాధించిన నాడు మన చిత్ర పరిశ్రమ పరిస్థితి మూడు పువ్వులు మూస్తై ఫలితాలుగానర్దిల్లుతుందని ఆశిద్దాం.

– చారుమతి

పశ్చిమగోదావరి జిల్లా యర్నగూడెంలో గ్రామపంచాయితీవారు ఏర్పాటుచేసిన పెదడువాపు నివారణ హోమియో శిబిరమును గోపాలపురం సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి సర్వారాయుడు ఈనెల 10వ ప్రారంభోత్సవం చేసిన చిత్రం. ఇందులో సర్పంచ్ శ్రీ బి. రామకృష్ణారావు, గోపాలపురం బి. డి. వో. శ్రీ ఆదంటి గాంధి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ శ్రీ పిన్నమనేని బ్రహ్మానందం గలరు.

మెదడువాపు జ్వరము హోమియోపతి వైద్యము

రాష్ట్రములో గత దిదు, ఆరుసంవత్సరములనుండి మెదడు వాపు జ్వరము పిల్లలలో కన్పించుచున్నది. ఈ వ్యాధి పిల్లలు మొదలు 15 సంవత్సరముల వరుసు గల వారి వరకు వస్తున్నదని. చాల మంది పసిపిల్లలు ఈ వ్యాధికి లోనై సరియైన చికిత్స లభించక ఎండిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధి పాలూవ్యముగా పెచ్చెరుగుచు, అక్టోబర్, నవంబర్ మాసాలలోనే వచ్చి పట్లు మనకు తెలుస్తున్నది.

మెదడువాపు జ్వరము ఎలా సంక్రమించుచున్నదో ఇంకా పరిశీలనలు సాగుచున్నవి. మనకు తెలిసినంత వరకు మెదడు వాపు జ్వరము వ్యాధి గ్రస్తమైన పందుల వల్ల కలుగుచున్నట్లు తెలుస్తున్నది. వ్యాధి గ్రస్తమైన పందులకు దోమలు కుట్టి, అదే దోమ పిల్లలకు కుట్టిన యెడల మెదడు వాపు జ్వరము వస్తున్నట్లు తెలుస్తున్నది

మెదడు వాపు జ్వర లక్షణాలు ముఖ్యంగా తీవ్రమైన జ్వరము, తల నొప్పి, వాడిపోయినట్లు కన్పించుట, ఆపస్మారకము, పక్షవాతము, నిద్రలేమి, చెప్పని ఎముకయందు నొప్పులో ఈ వ్యాధి లక్షణములుగా గోచరించుచున్నవి.

హోమియోపతికి వైద్యములో మెదడు వాపు జ్వరము కు చికిత్స గలదు. జ్వరముల లక్షణాలు అనుసరించి బెల్లడోనా 30 ×, ఆర్సెనిక్ 12 ×, బ్రయోనియా 30 ×, అర్నికా 30 × , పండులను వాడవచ్చు. వ్యాధి వరుసము అయిన తరువాత వచ్చు పీడ సమస్యకు అల్పాల్ప టానిక్ త్రిప్పము.

వ్యాధి రాకుండా తీసుకోవలసిన చర్యలలో ముఖ్యమైనవి (1) దోమలను అరికట్టాలి. (2) పురికి కాలువలందు, తేరుగల ప్రాంతాలలో పశువులు కట్టివేయుటకే స్థలములలో డి.డి.టి, గెమాక్సీన్, ఫెనాయిల్ చల్లవలెను. పందులను జనసాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాల నుండి దూరముగా తొలగించవలెను.

మెదడు వాపు జ్వరము పట్టణ ప్రాంతాలలో కన్న పల్లెలలో ఎక్కువగా వ్యాపించే సూచనలు ఉన్నవి. పల్లె ప్రాంతములలో వ్యాధి నివారణ చర్యలు పరిగ అనులుజరుపక పోవడమే కారణము.

శాస్త్రజ్ఞులు మెదడు వాపు జ్వరము పకు వచ్చే సూక్ష్మ క్రిములను కనిపెట్టి వ్యాధి నిరోధక చికిత్సకై వ్యాక్సినేషన్ ఆయోగు చేయడం ఎంతైనా అవసరమన్న.

డా. ఎ. జయచంద్ర.

—ంం—

దుమ్ముగూడెం పరపతి సంఘం పని తీరుపై సభ్యుల అసంతృప్తి

భద్రాచలం, అక్టోబరు 19 భద్రాచలం తాలూకా, దుమ్ముగూడెం గ్రామానికి చెందిన శ్రీ రాజుకృష్ణ సేవా సహకార పరపతి సంఘం అనేక అవక తవకలతో నడుస్తూన్నట్లు కొందరు అసంతృప్త సభ్యులు తెలియజేస్తున్నారు. 1984—85 లో రు.70 వేలు హామీ చెల్లించినట్లు శ్రీ డి.వి ఎస్ రాజు, శ్రీ నడుపల్లి వారి వెంకటరావు పేర్కొన్నారు.

ఈ సంస్థ సుమారు 1500 మంది సభ్యులతో ప్రతి సంవత్సరం 18 లక్షల టర్న్ ఓవర్‌లో నడుస్తోంది. ఈ సంస్థ ప్రభుత్వ పరంగా ఇంత వరకూ ఆడిట్ జరుపనందున అవినీతి, అక్రమాలు జరుగుటకు అవకాశం ఉంది.

రిజిస్ట్రేషన్ ఫీజు ఖర్చులకు 35 రూపాయలు ఖర్చుకాగా, సభ్యులనుండి 100 నుండి 150 రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ సంఘంపై గత నాలుగు సంవత్సరాలనుండి ప్రజలలో తీవ్ర అసంతృప్తి అనుభవమవుటకు గురి అగుటవలన తాము చెల్లించిన బకాయిలు తిరిగి చెల్లించ వలసి వస్తుందేమో నని ఖాతాదారులు భయపడుచున్నారని వ్యక్తపరుస్తున్నారు. కావున ఈ విషయాలు ఈ సంస్థకు సంబంధించిన అధికారులు తోక్యం చేసుకొని అవినీతి పరులపై సమగ్ర దర్యాప్తు జరిపించ వలసిందిగా శ్రీ రాజు, వెంకటరావు కోరారు. (క).

అపహాస్యం పాలయిన ప్రజాస్వామ్యం!

వెంకటగిరి, అక్టోబరు 19: పదవిలేనిదే ఒక్క క్షణం బ్రతకలేని యన్. టి. ఆర్. యిటీ వలబాస్కరరావు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎంతో బాధపడుతూ ప్రజాస్వామ్యం అనే ముసుగు ధరించి దేశంలోని ప్రతిపక్ష నాయకులను వెంటేసుకొని ప్రజాస్వామ్యమును పట్టణవీధిలో కూనిచేయబడిందని, తెలుగు దేశం పార్టీ (ఎన్. టి. ఆర్.) కార్యకర్తలు తిరుపతిలో ప్రజాస్వామ్యాన్ని చీల్చి చెండాడి అపహాస్యం పాలు చేశారని పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పందాశంకరయ్య వ్యాఖ్యానించారు.

ఆయా రాజకీయపార్టీ నాయకులు వారి భావాలను ప్రజలకు స్వేచ్ఛగా తెలియ చేసే అవకాశాలను శ్రీ రామారావు అనుచరులు నమ్ము చేసి అనేక అవరోధాలు అడ్డంకులు కల్పిస్తున్నారని రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు ముందెన్నడు జరుగలేదని తిరుపతిలో జరిగిన సంఘటనలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించగలరని ఆశిస్తున్నారని వారి ప్రకటనలో తెలియచేశారు. (వి)

కేవకడుగ్గ నృత్యమందిర్ వార్షికోత్సవం విజయవాడ క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన సందర్భంగా నృత్యం చేసిన వి. చుండూరు భువనేశ్వరి

ఒంగోలు రిక్షా కార్మిక సంఘ సమావేశం

ఒంగోలు, అక్టోబరు19: పట్టణ యన్. డి. పి. ఐ. రిక్షా కార్మికుల సమావేశం లో శ్రీ డి. వి. సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అత్యధికభాగం రిక్షాకార్మికులు హాజరయారు. సమావేశ ప్రాముఖ్యత గురించి శ్రీ డి. వి. సుబ్బారావు వివరించారు.

సమావేశంలో పదహారు సెంటర్లలో రిక్షా స్టాండులు ఏర్పాటు చేయాలని రిక్షా కార్మికులకు గుర్తింపు కార్డులు యివ్వాలని బ్యాంకుల నుండి రిక్షా కార్మికులకు స్వంత పూచీకత్తుపై ఋణము మంజూరు చేయాలని, రిక్షా కార్మికుల కుటుంబ సంక్షేమ పథకాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ముప్పై ఐదువందల కార్యవర్గ సభ్యులు గాను కార్య నిర్వాహక వర్గంగా శ్రీ దాసరి సుబ్బారావు, అధ్యక్షులుగా శ్రీ తోటకూర గురవయ్య ఇల్లూరి శివయ్య, ఈదాఆబ్బయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ చిన్నరెడ్డివారి శంకరరెడ్డి, ప్రధానకార్యదర్శిగా, శ్రీ కందిబండ్ల హరిబాబు, సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ దేవరంగట సుబ్బారావు, శ్రీకత్తి వారాయణ, యస్. వి. వి. ప్రసాద్ సహాయ కార్యదర్శులుగాను, శ్రీ కట్టా వెంకటేశ్వర్లు కోశాధికారిగాను, శ్రీ బాపట్ల ఏసు, శ్రీ ఏజెంట్ల మోషే, శ్రీ కూడారి వెంకయ్య, ఆర నైదర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (క)

'టెక్కలి చెట్లతాండ్ర రోడ్డు బాగుచేయాలి'

టెక్కలి, అక్టోబరు 19: ఇక్కడివుంది చెట్లతాండ్రకు గత పదహారు సంవత్సరాలలో రెండు పేర్ల రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిన జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సక్రమమైన రోడ్డు వలె జరిపించిన భావాలుమాత్రమే పూర్తిచేసి, రాళ్ల కుప్పలువేసి వదిలివేశారు. ప్రజలు పడుచుటకు వీలు లేకుండా తయారు అయ్యిందుకు శ్రీ రామకృష్ణ సేవాశ్రమం చెట్లతాండ్ర వారు, ఒక తీర్మానంలో తప్పు నిరసనను తెలియజేశారు. దీనిపొడవు సుమారు 8 కిలోమీటర్లు. ఈ రోడ్డు స్వాధీనంటనే బాగుచేయవలసిందిగా ఒక తీర్మానంలో వారు కోరారు. సభకు డా. టి.జోగారావు అధ్యక్షత వహించారు. ఆశ్రమంలోని విశ్రాంతి భవనాన్ని మరమ్మత్తులు జరిపించుటకు నిర్ణయం తీసుకున్నారు. (క)

'ఆటో చార్జీలు పెంచాలి'

విజయవాడ, అక్టోబరు 19: ది కృష్ణాజిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడి సమావేశం జరిగింది.

ఆటో చార్జీలు పెంచవలసిందిగా గతంలో విజయవాడ అర్బన్‌జిల్లా ఎస్.పి. కి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ సమావేశం మేరకు కలెక్టరుకు, ఆర్.టి.ఒ. కు మెమోరాండం సమర్పించి ఆటో చార్జీలు పెంచటానికి నిర్ణయించవలెనని తెలియపరిచారు.

ఆటోలకు మీటర్లు తీసివేయడానికి గాను ఇతర సంఘాలు తలపెట్టిన కార్యక్రమంలో మా యూనియన్‌కు ఎట్టి సంబంధం లేదని ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షు, కార్యదర్శులు: పి. గౌతమ్, ఎస్. దుర్గారావు తెలియచేశారు.

ఈ సమావేశంకి అధ్యక్షులు: శ్రీ పి. గౌతమ్ అధ్యక్షత వహించారు.

నిరుద్యోగులతో వ్యాపారం

గూడూరు, అక్టోబరు19: రాష్ట్రపబ్లిక్ సర్వీసుకమీషనువారు గ్రూపు 4 ఉద్యోగాల కంటుఅభ్యర్థనలనుఆహ్వానిస్తూ ప్రకటన చేయటంతో 10వ తరగతి ఉత్తీర్ణులయిన వారంతా అర్జీలు కావటంతో అలజడి ప్రారంభమయింది. ఏ ఆంగట్లో చూచినా దీపికలు ధరభాస్తు ఫారములు, చిరునామా అచ్చు చేసిన కవర్లలోపెట్టి అమ్మకం ప్రారంభమయింది. నెల్లూరు, బ్రంకు రోడ్డులోని వాలాఅంగళ్లలో దీని తాలూకుబోర్డులు కనిపిస్తున్నాయి. అవన్నిటిలో దీనిధర రూపాయి నుండి పది దాకా పలుకవచ్చు.

ఈ సారికి మాత్రమే పదవ తరగతి కనీస విద్యార్హత అని వచ్చే సారి నుండి ఇంటర్మీడియేట్‌గా నుండాలనని తెలియటంతో పదవ తరగతి ఉత్తీర్ణులయిన అభ్యర్థులంతా ఆ సదవకాశాన్ని సద్వినియోగంచేసుకొనివిభాగంలోనూ ఉద్యోగం సంపాదించాలనే ఆత్రతతోపేలసంఖ్యలో ఎగబడుతున్నారు. బి.ఎ.లు,ఎం.ఎ.లు కూడా దీనికి తలపడుతూన్నట్లు తెలుస్తోంది. ట్యూటోరియల్ కాలేజీలవారంటే ఆ పరీక్షకు కోచింగు యివ్వటానికి 175 రూపాయలు ఫీజుగా ఆకర్షణీయమయిన ప్రకటనలు చేస్తున్నారు.

ఆసలు ఉద్యోగాలెన్ని ఉంటాయి ఇంచుమించుగా ఐదువేలు అనుకుంటే గడువు లేదీలోపల కొన్నిలక్షల ధరభాస్తులు సర్వీసుకమీషను ఆఫీసుకు చేరగల వనిఆరుకుంటున్నారు. ధరభాస్తుఫీజు కొన్నిలక్షలరూపాయలు వసూలుకాగలదని అంచనా. ఇక ప్రయోజనంగా పాలు అమ్మేవారు, ట్యూటోరియల్ కాలేజీ వారు, ఆశాజీవులయిన ఈ నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగాతీసుకొని వ్యాపారం ప్రారంభించారు. (వి)

రాజోలులో ఋణాలు పంపిణీ

రాజోలు, పి. గన్నవరం సమితి ప్రాంతాలకు చెందిన 4617 మంది బలహీన వర్గాల వారికి 452 లక్షల రూపాయల ఋణాలను శ్రీ జవ్వాది పూజారి రాజోలులో జరిగిన ఒక కార్యక్రమంలో పంపిణీ చేశారు.

ప్రభుత్వ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ కుమార కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

కళాశాలలోని పదోజాబ విద్య శిక్షణల శిబిరాన్ని మంత్రి సందర్శించారు. (వి)

అంబేద్కర్ కాలనీ వాసులగోడు

టెక్కలి అంబేద్కర్ హరిజన కాలనీలో వీధి లైట్లు లేక పాములు మొదలగు విష పర్వాల బాధకు కాలనీ వాసులుమరి అవుతున్నారని, చోరింగ్ సమ్యు చెడి పోవుట వల్ల నీరు లేక కాలనీ వాసులు అల్లాడి యిబ్బంది పడుతున్నారని కాలనీలో ఉన్న నిరుపేదలకు జీవన పడుపాయం కరకు అర్థిక సహాయం వెంటనే చెయ్యాలనీకాలనీ వాసులు శ్రీకాకుళంజిల్లా కలెక్టరుకు కోరారు.

కలువపూలు

నవ వనితా పక్షపత్రిక

అక్టోబరు 1-15 సంచిక

★ మౌనరాగం
★ మరచిపోకు నేస్తం
★ సంఘ మిత్రుడు
★ ఆడవారంటే అందరికీ అలుసేనా ?
★ తల్లిదండ్రులందు...

సీరియల్స్

కథలు

మహాత్మా, క్రీడాకారిణులు మగవారా? దసరా వేడుకలు మొదలైన వ్యాసాలు "మా ఇంట్లో నేను"నటి మాధవి చెప్పిన వివరాలు * ఇంకా పాకశాస్త్రం * ఖర్జూర పండువల్ల లాభాలు * సాహిత్యంలో సెక్సు * మీరూ మీ బుద్ధీ * కుట్టుపని వంటి శీర్షికలు.

ఫిలిం తారా చాయ, సమ్మె చేసిన స్వరం, ఆడ పులి బొమ్మల కథలు... గేయాలు, కార్టూన్లు, వింతలు విశేషాలతో వెలువడింది.

ముఖ చిత్రం : నటి రాజ్యలక్ష్మి

డాక్టర్ సుబ్బారావు స్వదేశానికి తిరిగిరాక

హైదరాబాదు, అక్టోబరు 19

గుంటూరు జనరల్ హాస్పిటల్, మెడికల్ కాలేజీల మాజీ సర్జరీ చీఫ్ డాక్టర్ టి. సుబ్బారావు కామన్వెల్త్ ఫెలోషిప్ పథకం క్రింద బ్రిటన్‌లోని వివిధ ఆసుపత్రులలో సైటో సూరోలజీలో ప్రత్యేక శిక్షణ పొంది తిరిగి వచ్చారు.

ఈయన నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ టి. సర్వేశ్వరరావు తమ్ముడు.

పరిగి ఎమ్మెల్యే ఎన్నిక సక్రమమే

హైదరాబాదు, అక్టోబర్ 19:

రంగారెడ్డిజిల్లా, పరిగి నుంచి శాసన సభకు కాంగ్రెస్(ఐ) అభ్యర్థి శ్రీ అహ్మద్ షరీఫ్ ఎన్నిక సక్రమమేనని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. రామానుజులనాయుడు తీర్పు యిచ్చారు.

ఎన్నికలకు పోటీపోయిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కె. హరీశ్వరరెడ్డి శ్రీ షరీఫ్ ఎన్నికను సవాల్ చేశారు.

అంతకుముందు హైకోర్టు హోల్డను కింద కొట్టివేయాలని అడిగింది శ్రీ అహ్మద్ షరీఫ్‌కు మరొక్క పోల్లు వచ్చాయి.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 19:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి

బియ్యం:	
మహారి పాతది	రు. 295.00
హంస పాతది	రు. 255.00
కొన్నులు తెల్లది	రు. 135.00
నల్లది	రు. 155.00
మొక్కజొన్న రకరకాలు	రు. 150.00
రాగులు	రు. 145.00
జొన్న	రు. 50.00
గోధుమ:	
బన్సీ	రు. 450.00
పర్వతి	రు. 500.00
అముదాలు	రు. 400.00
నువ్వులు	రు. 710.00
మిర్చి పెనిరకం	రు. 1620.00
దాడ్డు	రు.
పసుపుకొమ్ములు పొట్టివి	రు. 1480.00
పొడుగువి	రు. 1520.00
ఉల్లిపాయలు	రు. 90.00
దనియాలు	రు. 600.00
చింతపండు	రు. 1630.00
పప్పులు	
అనకాపల్లి రకం	రు. 290.00
విజయవాడ రకం	రు. 305.00
కూరగాయలు 10 కేజీల ధర	
మామిడ్డ పేట	
బంగాళాదుంపలు	రు. 14.00
టమాటాలు	రు. 50.00
బెండకాయలు	రు. 35.00
వంకాయలు	రు. 16.00
పచ్చిమిర్చి	రు. 35.00
హోల్సేలింగ్:	
బంగాళా దుంపలు	రు. 15.00
టమాటాలు	రు. 28.00
బెండకాయలు	రు. 35.00
వంకాయలు	రు. 20.00
పచ్చిమిర్చి	రు. 35.00
పల్లిమండి:	
బంగాళాదుంపలు	రు. 14.00
టమాటాలు	రు. 32.00
బెండకాయలు	రు. 30.00
వంకాయలు	రు. 18.00
పచ్చిమిర్చి	రు. 24.00
అరటిపళ్ళు గెల (పచ్చివి)	రు. 32.00
మోసంబి (100)	రు. 50.00
యూపర్	
రాయర్ డెలిషియస్	రు. 240.00
ద్రాక్ష కెజి అనిషాపాకు	రు. 6.00

బెండి, బంగారు ధరలు

బొంబాయి, అక్టోబరు 19:

బెండి అరంధర	రు. 3575.00
ముగింపు ధర	రు. 3570.00
ప్లాండర్డు బంగారం	రు. 1980.00
ముగింపు ధర	రు. 1995.00
22 కార్టల్ బంగారం	రు. 1815.00
ముగింపు ధర	రు. 1829.00

కోడిగుడ్లు ధరలు

హైదరాబాదు, అక్టోబర్ 19:

కొనుగోలు ధర నూటికి	రు. 43.00
లోకు అమ్మకం ధర	రు. 45.00
చిల్లర అమ్మకం ధర	రు. 46.00

ఒకే గుర్తుపై ప్రతిపక్షాల పోటీ: యునైటెడ్ ఫ్రంట్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19:

రాబోయే సాధారణ ఎన్నికలలో ప్రతిపక్షం సమైక్య ఫ్రంట్ ఒకే కార్యక్రమంతో పోటీ చేస్తుందని ఫ్రంటు కార్యదర్శి శ్రీ ఇందర్‌కుమార్ గుజ్రాల్ చెప్పారు.

ఈ 20వ తేదీన జరుగనున్న ఫ్రంటు సమావేశంలో ఈ కార్యక్రమం తుది రూపం దిద్దుకుంటుందని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు ఒకే వేదిక ఒకే కార్యక్రమం రూపొందించాలని వీలైతే ఒక గుర్తుతో ఎన్నికలలో పోరాడాలని గురువారం నాడు ఇక్కడ జరిగిన సమావేశంలో ఫ్రంటు సారథ్య సంఘం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

వివిధ రాష్ట్రాలలో ప్రతిపక్షాల ఐక్యతకు జరుగుతున్న ప్రయత్నాలను కమిటీ సమీక్షించింది.

గుజరాత్‌లో జనతాదళ్ పర్యటనకు వెళ్ళి నప్పుడు జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కురాడోయేలోక్‌సభ ఎన్నికలలో అర్థడజను సీట్లు సర్దుబాటు ఏర్పాట్లు గురించి వివరించడమైందని శ్రీ గుజ్రాల్ తెలిపారు.

మహారాష్ట్రలో సీట్లు సర్దుబాటు చేయడంలో తీసుకున్న చర్యల గురించి కాంగ్రెస్ (ఎస్) అధ్యక్షుడు శ్రీ శరద్ పవార్ ఆ సమావేశంలో వివరించారు.

ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలలోకూడా ప్రతిపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో శ్రీ బీజూ పట్నాయక్, శ్రీ రామకృష్ణ హెగ్డేలు తీసుకున్న చర్యలను సమావేశం గమనించిందన్నారు.

తమిళనాడులో ప్రతిపక్షాలకు ఒక రూపం ఇవ్వడానికి జరుగుతున్న కృషిని, అనేక ఇతర రాష్ట్రాలలో కూడా సమైక్యతకు జరుగుతున్న ప్రయత్నాలను ఫ్రంటు గమనించినట్లు శ్రీ గుజ్రాల్ చెప్పారు.

ఎ మిదిమంది సభ్యులు గల జనతా పార్టీ సంఘం ప్రతిపక్షాల ఐక్యతకు చేస్తున్న ప్రయత్నాలను గురించి శ్రీ చంద్రశేఖర్ సమావేశంలో చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీలు, భారతీయ జనతా పార్టీ, లోక్‌దళ్‌వంటి ఫ్రంటులో సభ్యులుగా లేని ప్రతి పక్షాలతో ఒక అవగాహనకు రావడానికి వారితో సంప్రదింపులు జరపాలని సమావేశం నిర్ణయించింది. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం జి. రామచంద్రన్, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేలు తీసుకున్న చర్యలను సమావేశం గమనించిందన్నారు.

తమిళనాడులో ప్రతిపక్షాలకు ఒక రూపం ఇవ్వడానికి జరుగుతున్న కృషిని, అనేక ఇతర రాష్ట్రాలలో కూడా సమైక్యతకు జరుగుతున్న ప్రయత్నాలను ఫ్రంటు గమనించినట్లు శ్రీ గుజ్రాల్ చెప్పారు.

ఎ మిదిమంది సభ్యులు గల జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, శ్రీ హెచ్.ఎన్. బహుగుణ, శ్రీ శరద్ పవార్, జనతాదళ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ బీజూ పట్నాయక్, శ్రీ రితుభాయ్ అజాది ((రాష్ట్రీయ కాంగ్రెస్) సమావేశానికి హాజరయారు.

ఎర్వాడ్ పథకాన్ని సాగనీయం

ఢాకా, అక్టోబరు 19:

బాంగ్లాదేశ్‌లో ఉపజిల్లా ఎన్నికలు జరపాలన్న సైనిక ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలనీ, ఈ ప్రయత్నంలో ఎలాంటి పార్టీలకు ఏర్పడినా తెక్కచేయరాదనీ అధేశ ప్రధాన ప్రతిపక్షాలన్నీ ప్రకటించాయి. 15 పార్టీల ఐక్య సంఘటన ఎడు పార్టీల ఐక్యసంఘటన కూడా యీ కృతనిశ్చయాన్ని ప్రకటించాయి.

ఈ ఆధరు సంఘటనల నాయకులు నిన్న ఇక్కడ సమావేశమై, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి వీలుగా ఉపజిల్లా ఎన్నికలు జరపగల మన జనరల్ ఎర్షాద్ చేసిన ప్రకటనకు నిరసన తెలిపారు. ఈ ఉభయ వరాలవారు వేరువేరుగా ప్రకటనలు చేసినప్పటికి, ఒకే విధమయిన ప్రకటనలు చేసారు. ప్రభుత్వ ప్రయత్నం వల్ల దేశం సర్వనాశనం కాగలదని వీరు హెచ్చరించారు.

సంకుచిత పంథాను విడనాడి దేశంలో ప్రజాస్వామ్యాన్నినెలకొల్పడానికిముందుగా అత్యంత ప్రధానమయిన రాజకీయ సమస్యలను పరిష్కరించ వలసిందిగా యీ ఉభయులు ప్రభుత్వాన్ని కోరారు.

